


Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక


విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో
నూతనంగా ప్రారంభించిన
యువతరం తెలుగు దినపత్రిక లో
పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు,
నియోజకవర్గ ప్రతినిధులు,
మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

ప్రచురణ : కర్నూలు సంపుటి : 03 సంచిక : 24 , పేజిలు : 08, వెల రూ. 4 రూ/ శుక్రవారం 15 - 08 - 2025

## దిందా పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య



❄పోడు భూములకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుంచి హైదరాబాద్‌కు 400 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు.

❄రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్‌కు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు.

పోడు భూములకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుంచి హైదరాబాద్‌కు 400 కిలోమీటర్ల మిగతా 2లో

### గెలిచామని మీరు అనుకుంటున్నారు..

## ప్రజలు అనుకోవడం లేదు

**ఓటర్లను పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదు**

అసలైన ఓటర్లు ఓటు వేయలేదని వ్యాఖ్య

వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న అవినాశ్ రెడ్డి

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది.



పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. మిగతా 2లో

## రాజీనామా చేసి ఎన్నికలకు రా..?

**జగన్‌కు బీటెక్ రవి ఓపెన్ ఛాలెంజ్**

పులివెందులలో రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడి టీడీపీ గెలిచిందని వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

ఈ విమర్శలకు టీడీపీ నేత బీటెక్ రవి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

పులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో తాను 60 వేల ఓట్ల తేడాతో ఓడిపోయాయనని, తాను కూడా వాళ్ల లాగే చౌకబారు ఆరోపణలు చేయాలా అని ప్రశ్నించారు.



పులివెందులలో రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడి టీడీపీ గెలిచిందని వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ విమర్శలకు టీడీపీ నేత బీటెక్ రవి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.పులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో తాను 60 వేల ఓట్ల తేడాతో ఓడిపోయాయనని, తాను కూడా వాళ్ల లాగే చౌకబారు ఆరోపణలు చేయాలా అని ప్రశ్నించారు. మిగతా 2లో

## మనుషులకు ఆధార్.. భూములకు భూధార్

**భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించండి**

**నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం**

**ఏర్పాటుచేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్‌సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు**



హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని తలెత్తిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే, రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు

భూధార్ నంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి

రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సమీక్షలో సీఎం వెల్లడి

రాష్ట్ర వ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

లైసెన్స్‌డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు.

కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను పరిశీలించారు.

ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, కార్యాయాలు పూర్తిగా ప్రజలకు స్నేహ పూర్వక వాతావరణంలో, సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు వివరించగా, ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు

ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని.. కార్యాయాలు పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో... సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు.

## అలా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుంది



❄భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు.

❄ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు.

భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే మిగతా 2లో

### కాంగ్రెస్ పాలించే

## రాష్ట్రంలో దొంగ ఓట్లు

దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదు

రాహుల్ గాంధీ పార్టీ పాలించే తెలంగాణలోనే ఒక పల్లెటూరు లోనే 950 ఓట్లు కాస్త 2500 పెరిగాయని, అందుకే కేంద్రం బీహార్ నుంచి సర్వే మొదలు పెట్టిందని ఎంపీ రఘునంద రావు పేర్కొన్నారు.

రాష్ట్ర ఎన్నికల అధికారికి మెదక్ నియోజకవర్గంలో ఐలపూర్ గ్రామంలో 700 పైగా దొంగ ఓట్లు ఎట్లా పెరిగాయనే అంశంపై ఫిర్యాదు చేశారు.



రాహుల్ గాంధీ పార్టీ పాలించే తెలంగాణలోనే ఒక పల్లెటూరు లోనే 950 ఓట్లు కాస్త 2500 పెరిగాయని, అందుకే కేంద్రం బీహార్ నుంచి సర్వే మొదలు పెట్టిందని ఎంపీ రఘునంద రావు పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి మెదక్ నియోజకవర్గంలో ఐలపూర్ గ్రామంలో 700 పైగా దొంగ ఓట్లు ఎట్లా పెరిగాయనే

ఏపీ

## యుద్ధం ఆపకపోతే పర్యవసానాలు తీవ్రంగా వుంటాయి

కాల్పుల విరమణే తమ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేసిన అమెరికా

పుతిన్ కేవలం బెదిరిస్తున్నారు, బ్లఫ్ చేస్తున్నారన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు



తమ భేటీ తర్వాత కూడా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపకుంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను గట్టిగా హెచ్చరించారు. ఈ రోజు అలాస్కాలోని యాంకరేజ్‌లో మిగతా 2లో

## భారత్-సింగపూర్ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

ముగిసిన మూడో మినిస్టీరియల్ రౌండ్ టేబుల్ సమావేశం

అధిక ప్రభావం ఉన్న రంగాల్లో తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి భారత్-సింగపూర్ పనిచేస్తున్నట్లు ఇరుదేశాల ప్రతినిధులు తెలిపారు.



న్యూఢిల్లీలో తాజాగా జరిగిన మూడో భారత్-సింగపూర్ మినిస్టీరియల్ రౌండ్ టేబుల్ (ఐఎస్ఎంఆర్) సమావేశం విజయవంతంగా ముగిసింది. అధిక ప్రభావం ఉన్న రంగాల్లో తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి మిగతా 2లో

## జగన్ నోటిపై అదుపు కోల్పోతున్నారు



❄వంగి కొబ్బరికాయ కొట్టలేని జగన్.. చంద్రబాబు వయసు గురించి మాట్లాడడమా?

❄పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం

❄జగన్ రెడ్డి ఒళ్లు బలిసి మాట్లాడుతున్నారని విమర్శలు

❄ఒళ్లు బలిసిన వారి సంగతిని లోకేశ్ చూసుకుంటారని వ్యాఖ్యలు మిగతా 2లో

జగన్ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తిప్పికొట్టిన మంత్రి నారా లోకేశ్

'నోట్ల చోరీ' వల్లే వైసీపీ ఓటమి పాలైందని ఘాటు విమర్శ

పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ: నారా లోకేశ్

పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల గెలుపు

తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత

విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు

భారీగా తరలివచ్చి మద్దతిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

తమకు ప్రజలతోనే అసలైన 'హాట్‌లైన్' ఉందని స్పష్టీకరణ

మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి తిరిగి అగ్రస్థానం

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్ర ప్రగతి ఖాయమని ధీమా

### 30 ఏళ్ల తర్వాత ప్రజలు

## స్వేచ్ఛగా ఓటేశారు

**పరుగులు పెడుతున్న పోలవరం.. మంత్రి నారా లోకేష్ ట్వీట్**

**జగన్... నేను దేని గురించి మాట్లాడుతున్నానో మీకు బాగా తెలుసు!**


కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. మిగతా 2లో



స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### రాష్ట్రంలో ప్రజాస్వామ్యం

## ఖూనీ అయింది



❄పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల ఫలితాలపై వైసీపీ స్పందన

❄పోలీసులు, ఎన్నికల సంఘం తీరును ప్రజలు గమనించారన్న శ్యామల

❄ఎన్నికల వెబ్ కాస్టింగ్ ఫుటేజీని విడుదల చేయాలని డిమాండ్ మిగతా 2లో

## యుద్ధం ఆపకపోతే పర్యవసానాలు తీవ్రంగా వుంటాయి



ఇరు దేశాధినేతల మధ్య జరగనున్న శిఖరాగ్ర సమావేశానికి ముందు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశం తర్వాత కూడా యుద్ధాన్ని కొనసాగిస్తే రష్యా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఐరోపా దేశాల అధినేతలతో జరిగిన వర్చువల్ సమావేశంలో ట్రంప్ ఈ విషయంపై చాలా స్పష్టంగా ఉన్నారని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తెలిపారు. ఉక్రెయిన్‌లో వెంటనే కాల్పుల విరమణ సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ తేల్చిచెప్పినట్లు మెక్రాన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌కు సంబంధించిన భూభాగాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నా అది కేవలం ఆ దేశ అధ్యక్షుడికే ఉంటుందని ట్రంప్ హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో ట్రంప్, పుతిన్, జెలెన్‌స్కీలతో త్రైపాక్షిక సమావేశం నిర్వహించే ఆలోచన కూడా ఉందని మెక్రాన్ అన్నారు. అయితే, ఈ సమావేశంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్ కేవలం నాటకాలాడుతున్నారని, అమెరికాతో చర్చల ముందు ఒత్తిడి పెంచేందుకే ఉక్రెయిన్ సరిహద్దుల్లో దాడులను తీవ్రతరం చేశారని ఆరోపించారు. మొత్తం ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోగలమనే భ్రమ కల్పించేందుకు పుతిన్ ప్రయత్నిస్తున్నారని జెలెన్‌స్కీ అన్నారు. ఆంక్షలు తమపై ప్రభావం చూపడం లేదని రష్యా చెబుతున్నా, వాస్తవానికి ఆ దేశ యుద్ధ ఆర్థిక వ్యవస్థను అవి తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన తెలిపారు. తమ దేశ భూభాగాలను వదులుకునే ప్రసక్తే లేదని జెలెన్‌స్కీ మరోసారి తేల్చిచెప్పారు. మరోవైపు, ఈ కీలక చర్చల నుంచి తమను, ఉక్రెయిన్‌ను పక్కన పెట్టడంపై ఐరోపా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ నేతృత్వంలో జరిగిన వర్చువల్ సమావేశంలో యూరప్, ఉక్రెయిన్ భద్రతా ప్రయోజనాలను కచ్చితంగా పరిరక్షించాలని నేతలు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రష్యా బలగాలు తూర్పున ఉన్న పోక్రోవ్‌స్క్ నగరాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ కీలక సమావేశానికి ముందు ఇది రష్యాకు వ్యూహాత్మక విజయంగా మారే అవకాశం ఉందని సైనిక విశ్లేషకులు భావిస్తున్నారు.

## భారత్-సింగపూర్ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

భారత్-సింగపూర్ పనిచేస్తున్నట్లు ఇరుదేశాల ప్రతినిధులు తెలిపారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ సెప్టెంబర్‌లో భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ సమావేశం కీలకంగా మారింది. ఈ ఉన్నత స్థాయి మంత్రుల సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఆరు అంశాలపై చర్చ జరిగినట్లు అధికారులు తెలిపారు. డిజిటలైజేషన్ , స్కిల్ డెవలప్‌మెంట్ , సుస్థిరత , హెల్త్ కేర్ ఽ మెడిసిన్ , అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్ , కనెక్టివిటీ , సెమీకండక్టర్స్ అండ్ గ్రీన్ ఎనర్జీ భారత్ సెమీకండక్టర్ల తయారీ ఆశయాలకు సింగపూర్ మద్దతు ప్రకటించింది. అదనంగా ఇరుపక్షాలు గ్రీన్ హైడ్రోజన్ సహకారాన్ని అన్వేషిస్తున్నట్లు చెప్పాయి. రాబోయే రోజుల్లో ఒడిశా హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారుతుందని తెలిపాయి.

## దిందా పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య

పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్‌కు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం కాగజ్‌నగర్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటని ప్రశ్నించారు. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. లగచర్లలో, గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్టు చేసిందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని, రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ, రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, దిందా గ్రామ బీసీలు భూముల గురించి అడిగితే మాత్రం అరెస్ట్ చేయడం, బీసీలకు మోసం చేయడం కాదా? అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యే వారి ఓట్లతో గెలిచి, ఈ రోజు వారి గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి, కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఈ విషయాన్ని ఎందుకు చేరవేయడం లేదని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని, వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బంది పెడుతున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అలా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుంది

ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో అనివార్య పరిస్థితుల్లో దేశ విభజన జరిగిందన్నారు. "భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగింది. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా మారుతుంది" అని గడ్కరీ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

## జగన్ నోటిపై అదుపు కోల్పోతున్నారు

నెల్లూరు: పులివెందులలో 30 ఏళ్ల తర్వాత జడ్పీటీసీ ఎన్నికకు నామినేషన్లు దాఖలు కావడం, పోలింగ్ జరగడంతో వైకాపా నాయకులు తట్టుకోలేకపోతున్నారని మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. నెల్లూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల కోసం నిత్యం పోరాటం సాగిస్తున్నారు. రోజులో 12 గంటలు నిరంతరంగా పనిచేయగల శక్తి చంద్రబాబు సొంతం. క్రమశిక్షణ, కష్టపడేతత్వానికి మారుపేరైన చంద్రబాబు పేరెత్తే అర్హత జగన్‌కు లేదు. మద్యం కేసులో సిట్ రోజుకో అంశాన్ని వెలికితీస్తుండటంతో గందరగోళానికి గురవుతున్న జగన్ నోటిపై అదుపు కోల్పోతున్నారు. ప్రజాసేవలో ఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు బ్యాక్‌గ్రౌండ్ ఏంటి.. జగన్ బ్యాక్‌గ్రౌండ్ ఏంటి? ఇకనైనా జగన్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. లేదంటే జగన్, ఆయన బ్యాచ్ ఫలితం అనుభవించక తప్పదు" అని సోమిరెడ్డి అన్నారు. వైసీపీ అధినేత జగన్ పై సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కనీసం వంగి కొబ్బరికాయ కొట్టలేని జగన్, నిరంతరం ప్రజాసేవలో ఉండే చంద్రబాబు వయసు గురించి మాట్లాడడమా! అంటూ ఎద్దేవా చేశారు. బుధవారం నాడు నెల్లూరులో మీడియాతో మాట్లాడిన సోమిరెడ్డి, జగన్ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "గత 30 ఏళ్లలో తొలిసారిగా పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు వేసి, పోలింగ్ నిర్వహించే పరిస్థితి వచ్చింది. తమ కంచుకోటలో ప్రజాస్వామ్యం బతకడాన్ని చూసి ఓర్వలేక పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఒళ్లు బలిసి మాట్లాడుతున్నారు. ఇవే చివరి ఎన్నికలు అని, కృష్ణారామ అని జపం చేసుకోవాలని, నరకానికి పోతారని అంటూ చంద్రబాబుపై నోరు పారేసుకుంటున్నారు" అని సోమిరెడ్డి ఆరోపించారు. వైసీపీ పాలనలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో అరాచకాలు సృష్టించి, ప్రతిపక్షాలు నామినేషన్లు కూడా వేయలేని దుస్థితి కల్పించారని ఆయన గుర్తుచేశారు. చంద్రబాబు క్రమశిక్షణ, కష్టపడే తత్వానికి మారుపేరని, ఆయన రోజుకు 12 గంటలకు పైగా రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తారని సోమిరెడ్డి తెలిపారు. "రాముడు, కృష్ణుడు లోకకళ్యాణం కోసం తపించినట్లే, చంద్రబాబు కూడా నిత్యం ప్రజల కోసమే పోరాడుతున్నారు. అలాంటి వ్యక్తి పేరు పలికే అర్హత కూడా జగన్‌కు లేదు" అని ఆయన అన్నారు. లిక్కర్ స్కామ్‌పై సిట్ దర్యాప్తులో రోజుకో కొత్త విషయం బయటకు వస్తుండటంతో గందరగోళానికి గురైన జగన్, నోటిపై అదుపు కోల్పోతున్నారని విమర్శించారు. "రాజకీయాల్లోకి రావాలంటే తండ్రి చనిపోవాలి, సీఎం కావాలంటే చిన్నాన్న హత్యకు గురికావాలి... ఇదే జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహం. ప్రజాసేవలో అపార అనుభవం ఉన్న చంద్రబాబు బ్యాక్ గ్రౌండ్ ఏమిటి? జగన్ బ్యాక్ గ్రౌండ్ ఏమిటి?" అని సోమిరెడ్డి ప్రశ్నించారు. జగన్ రెడ్డి, ఆయన అనుచరులు ఇకనైనా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఒళ్లు బలిసిన వారి సంగతిని లోకేశ్ చూసుకుంటారని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రంగా స్పందించారు. ఈ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఆమె వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల నాటి వెబ్ కాస్టింగ్ ఫుటేజీని ప్రజల ముందు పెట్టాలని సవాల్ విసిరారు. ఈ మేరకు శ్యామల సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనించారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిన్నాయనే విషయం అందరికీ అర్థమైందని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో అధికార టీడీపీపై తీవ్ర విమర్శలు చేసిన శ్యామల, ప్రభుత్వ పారదర్శకతను నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. పులివెందులలో

# భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించండి

ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, కార్యాయాలు పూర్తిగా ప్రజలకు స్నేహ పూర్వక వాతావరణంలో, సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు వివరించగా, ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని తలెత్తిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం సూచించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని.. కార్యాయాలు పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో... సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంబోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, మ్యుటేషన్‌కు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు.

# 30 ఏళ్ల తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారు

దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నారని మంత్రి నారా లోకేష్ ట్విట్ చేశారు. అభివృద్ధికి కేర్ ఆఫ్ అడ్రస్ చంద్రబాబు అని ఆయన పేర్కొన్నారు. పోలవరం పనులపై మంత్రి నిమ్మల రామానాయుడు విడుదల చేసిన ఓ వీడియోను.. నారా లోకేష్ ఆ ట్వీట్కు జత చేశారు. 'పోలవరం డయాఫ్రం వాల్ మొత్తం పొడవు 1396 మీటర్లకు గానూ, 500 మీటర్ల నిర్మాణం పూర్తయింది. 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా, వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి...' అంటూ నిమ్మల రామానాయుడు పోస్ట్ చేశారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ చేస్తున్న 'ఓట్ల చోరీ' ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఎన్నికల్లో ఓటమికి సాకులు వెతకడం మానుకోవాలని, 'నోట్ల చోరీ' వల్లే ప్రజలు వైసీపీని తిరస్కరించారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన సోషల్ మీడియా వేదికగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలతోనే నిజమైన 'హాట్‌లైన్' ఉందని లోకేశ్ అన్నారు. పదేపదే తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. "ఓట్ల చోరీ జరిగిందని చెప్పడం కాదు.. వరుస కుంభకోణాల్లో మీరు చేసిన నోట్ల చోరీ వల్లే ఓడిపోయారు. నేను దేని గురించి మాట్లాడుతున్నానో మీకు బాగా తెలుసు" అంటూ లోకేశ్ పరోక్షంగా మద్యం స్కామ్‌లను ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్ర ప్రగతికి కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. "మా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలబెడతాం" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా, నిరాధార ఆరోపణలు చేయడం తగదని ఆయన జగన్‌కు హితవు పలికారు. మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు.. నిన్న మంజీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పు.. నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కట్టాక రిపేర్లు వస్తుంటాయనే విషయాన్ని మధ్యపెట్టి కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లను బూచిగా చూపించి కమిషన్ల పేరిట కక్షగట్టడం అత్యంత దుర్మార్గం అని ధ్వజమెత్తారు. బలహీనంగా ఉన్న ఇతర గేట్ల రోప్ లను అలాగే గాలికొదిలేస్తే కూడా అలాగే పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ? అని ప్రశ్నించారు.

# కాంగ్రెస్ పాలించే రాష్ట్రంలో దొంగ ఓట్లు

అంశంపై ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మొదటి సారి పొరపాటు జరిగిందని 10 జనవరి ,2024 లో స్థానిక సర్పంచ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కి ఫిర్యాదు చేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ఇచ్చిన ఫైనల్ ఓటర్ లిస్టు కంటే నెల ముందు ఇచ్చామని, 19 జనవరి 2024న జిల్లా కలెక్టర్ కు అదే సర్పంచ్ చేత ఫిర్యాదు కూడా ఇప్పించామని తెలిపారు. 28 ఫిబ్రవరి 2024 న ఫైనల్ ఓటర్ లిస్టు వచ్చాక తహశీల్దార్ కు, అప్పటి సీఈఓ వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఒక చిన్న పల్లెటూరు లో 950 ఉండాల్సిన ఓట్లు దాదాపుగా 700 ఓట్లు ఎట్లా పెరిగాయని ప్రశ్నించారు. ఐలపూర్ లో ఉన్న ఇండ్ల వివరాలను 1-1 నుంచి 3-8 వరకు ఇండ్లు ఉంటే స్మశానవాటికకు, బోరింగ్ కు, ట్యాంక్ కు కూడా ఇంటి నెంబర్లు ఇచ్చి ఇష్టమున్నట్టు ఓటర్లను కలిపారని మండిపడ్డారు. 950 ఓట్లు ఉండాల్సిన ఐలపూర్ లో ఇప్పుడు చూస్తే ఏకంగా 2500 ఓట్లు కనపడుతున్నాయన్నారు. ప్రస్తుతం మరో నాలుగు పోలింగ్?స్టేషన్ల కూడా పెరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్?అధినేత రాహుల్?గాంధీ బెంగళూరు లో రెండు దొంగ ఓట్లను చూపి అడ్డగోలు విమర్శలు చేస్తున్నాడని, వేల ఓట్లు ఇక్కడ పెరిగితే వాటిని తొలగించవద్దా అంటూ నిలదీశారు. దొంగ ఓట్లకు మీ మద్దతు ఉన్నదా, దొంగ ఓట్లు తీసేస్తే మీకు భయం దేనికి అంటూ నిలదీశారు. దొంగ ఓట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పష్టం చేశారు. అందుకే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ తెలంగాణలో సైతం జరపాలని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో ఎంపీ రఘునందన్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. దొంగ ఓట్లు ఎవరు చేశారో విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఈ తప్పు ఎవరు చేసినా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అయితే కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ.. దొంగ ఓట్లు ఉన్నాయంటారని.. కానీ ఆయనే ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. మరి వాటిని ఎలా ఏరిపారేయాలో రాహుల్ గాంధీనే చెప్పాలని వ్యంగ్యంగా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి రఘునందన్ రావు సూచించారు. ఇక ఓట్ల చోరీపై బాధ్యత ఉన్న నేతలు సైతం కనీస బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఎందుకు అవసరమనే అంశంపై ఒక చిన్న ఉదాహరణ చెబుతానన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరువులోని ఐలాపూర్‌లో ఒక చిన్న పొరపాటు జరిగిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల కంటే ముందు.. ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారని.. ఆ క్రమంలో ఐలాపూర్‌లో 700లకు పైగా దొంగ ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. దీనిపై అప్పుడే జిల్లా ఎలక్టొరల్ ఆఫీసర్‌కు ఫిర్యాదు సైతం చేశామన్నారు. అనంతరం ఆ గ్రామ మాజీ సర్పంచ్‌తో జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేయించామన్నారు. కానీ ఎటువంటి యాక్షన్ మాత్రం తీసుకోలేదని పెదవి విరిచారు. ఆ తర్వాత ఎమ్మార్వోకి సైతం ఫిర్యాదు చేశామని వివరించారు. ఆయన కూడా చర్యలు తీసుకోకపోవడంతో.. అప్పటి ఎన్నికల సంఘం సీఈవో వికాస్ రాజ్‌కు ఫిర్యాదు చేశామని వివరించారు. శ్మశానానికి, స్కూల్‌కి సైతం డోర్ నెంబర్ కేటాయించారన్నారు. ఇప్పుడు పోలింగ్ స్టేషన్ల నెంబర్ల మార్చి.. రెండు ఉన్న పోలింగ్ స్టేషన్లను నాలుగుకు పెంచారని చెప్పారు. అధికారులు ఎవరైనా ఒక్క సారి ఐలాపూర్‌కి రండి.. అక్కడి పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని తెలిపారు. ఓటర్ల జాబితాను ఒక సారి పరిశీలించి.. రివిజన్ చేయాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. ఇక్కడ ఓటరు లిస్ట్‌ను ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తుందని వివరించారు. ఒక్క చిన్న గ్రామంలోనే ఇంత జరిగితే దేశంలో ఇంకెన్ని దొంగ ఓట్లు ఉంటాయంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. 2024 పార్లమెంట్ ఎన్నికల కంటే ముందు పెరిగిన ఓట్లపై రివిజన్ చేయాల్సిందన్నారు. రెండు ఓట్లు చూపించి రాహుల్ గాంధీ అంత అరిచారని వ్యంగ్యంగా అన్నారు. తాను ఇన్ని ఓట్ల ఆధారాలతో మాట్లాడుతున్న కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

# గెలిచామని మీరు అనుకుంటున్నారు.. ప్రజలు అనుకోవడం లేదు

ఈ నేపథ్యంలో వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి మాట్లాడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు. నిజమైన ఓటర్లను అసలు పోలింగ్ బూత్ లలోకి పోనివ్వలేదని ఆయన అన్నారు. దీన్ని ఎవరైనా ఎలక్షన్ అంటారా? అని మండిపడ్డారు. ఎన్నికలలో గెలిచామని మీరు అనుకుంటున్నారే కానీ... ప్రజలు అనుకోవడం లేదని చెప్పారు. ప్రజలు ఓటు వేస్తే కదా... మీరు గెలిచామని చెప్పుకోవడానికి అని అవినాశ్ అన్నారు. మీకు ఓటు వేసిన మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారని అనుకోవడం లేదని ఎద్దేవా చేశారు. అసలైన ఓటర్లు ఓటు వేయలేదు కాబట్టి మీరు గెలిచారని వాళ్లు అసలే అనుకోరని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలతో వైసీపీ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని అవినాశ్ అన్నారు. వీరికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజు వస్తుందని చెప్పారు. అప్పుడు మనం వీళ్ల మాదిరి దొంగ ఓట్లతో కాకుండా... మనం ఎప్పుడూ చేసే విధంగా నిజమైన ఓటింగ్ తోనే వీళ్లకు గుణపాఠం చెబుదామని అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత పులివెందుల జెడ్పీటీసీ స్థానంలో తెలుగుదేశం జెండా ఎగిరింది. మంగళవారం ఉదయం పోలింగ్ నిర్వహించిన అధికారులు పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. ఇందులో ఉదయం 7 గంటలకు ఎన్నికల అధికారులు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించగా.. కాసేపటి క్రితమే షాకింగ్ ఫలితం వెలువడింది. సొంత ఇలాఖాలో మాజీ సీఎం వైస్ జగన్‌కు ప్రజలు షాకిచ్చారు. టీడీపీ అభ్యర్థి, పులివెందుల అసెంబ్లీ ఇంచార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి భారీ విజయం సాధించారు. ఆమె తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై 6,033 ఓట్ల తేడాతో భారీ విజయం సాధించారు. అయితే, లతారెడ్డికి 6,716 ఓట్లు రాగా.. హేమంత్ రెడ్డికి 683, ఇతరులకు 239 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మారెడ్డి లతారెడ్డి పులివెందుల జడ్పీటీసీగా ఎలెక్ట్ అయినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాసేపట్లో ఆమెకు ధృవీకరణ పత్రం అందజేయనున్నారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని తెలుగుదేశం కైవసం చేసుకుంది. తాజాగా ఈ ఫలితాలపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ.. 'నిజమైన పోటీ జరిగి టీడీపీ గెలిచి ఉంటే బాధ ఉండేది. ఇలా గెలవడం ఒక గెలుపు కాదు. గెలిచారని మీరు అనుకోవడమే తప్పు.. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అనుకోరు. మీరు వేయించిన దొంగ ఓటర్లు కూడా మీ పార్టీ గెలిచిందని అనుకోరు. పోలీసుల సహకారంతో దొంగ ఓట్లు వేస్తే ఎన్నిక అంటారా?' అని అవినాష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టుకుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93% ఉంటే.. జూలైలో -0.44% కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు. అరెస్టులను ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.

# రాజీనామా చేసి ఎన్నికలకు రా..?

అప్పుడు కూడా దౌర్జన్యాలు, అరాచకాలు చేసి జగన్ గెలిచారని తాను ఆరోపిస్తున్నానని చెప్పారు. మరి ఇప్పుడు జగన్రాజీనామా ఎన్నికలకు వస్తారా బీటెక్ రవి ఓపెన్ ఛాలెంజ్ చేశారు. తాను ఎన్నికలకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జగన్ సిద్ధమనుకుంటే ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపుపైనా ఆయన స్పందించారు. పులివెందులలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు జరగలేదన్నారు. 1995 ఎన్నికలు జరిగాయని.. అప్పటి నుంచి అన్ని సార్లు ఏకగ్రీవం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. పులివెందుల్లో టీడీపీ గెలవడంతో ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమైనట్టు జగన్ మాట్లాడుతున్నారని, పులివెందులలో 33 వార్డులు, ఏడు జడ్పీటీసీలు, 101 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అవుతాయా అని ప్రశ్నించారు. ఏదైనా చేసేటప్పుడు కొంచెం ఆలోచించాలని సూచించారు. జగన్ దరిద్రం వల్ల నామినేషన్లు కూడా 11 వచ్చాయని ఎద్దేవా చేశారు. 11 సీట్లు 11 నామినేషన్లు, భారీ ఓటమి జగన్‌కు దక్కిందని విమర్శించారు. "నేను ఇప్పటికీ జగన్‌ను, అవినాశ్‌ను గౌరవించే మాట్లాడతా. కానీ నన్ను మాత్రం అసభ్యంగా మాట్లాడతారు. జగన్‌కు అహంకారం దించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చాలా మంది నాయకులు మాకు చెప్పారు. ఎన్నికల్లో కూడా సహకరిస్తామని చెప్పారు. ఇంకా వైసీపీ కార్యకర్తలు చెప్పిన మాటలు వింటే జగన్ ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుంది. అంతనీచాతినీచంగా, ఘోరంగా జగన్‌ను సొంత కార్యకర్తలే తిడుతున్నారు. ఐదేళ్లు వాళ్లతో పనులు చేయించుకుని పావలా బిళ్ల కూడా ఇవ్వలేదని వైసీపీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులు తాకట్టు పని చేస్తే రూపాయి కూడా ఇవ్వలేదని, మీకు సహకరిస్తామని వైసీపీ నేతలే చెప్పారు. కానీ వైసీపీ వాళ్లు చెప్పిన మాటలను నేను నమ్మలేదు. ఎన్నికల జరిగిన తర్వాత ఇప్పుడు నమ్ముతున్నాం. నిజంగా జగన్ మోహన్ రెడ్డిపై వైసీపీ వాళ్లకు కసి ఉంది." అని బీటెక్ రవి తెలిపారు. "పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరగకుండా చేసే దానికి విశ్వ ప్రయత్నం చేశారు. అయినా సరే టీడీపీనే గెలిచింది. అచ్చెవల్లి గ్రామంలో వైసీపీకి నలబై ఓట్లు మాత్రమే పడ్డాయి. ఎన్నికల కేంద్రాల్లో వెబ్ కెమెరాలు, జాయింట్ కలెక్టర్ ఉన్నారు.. దొంగ ఓట్లు వేసుకోవాల్సిన అవసరం మాకు లేదు. వాళ్లకు చేతనైనప్పుడు రౌడీయిజం, దౌర్జన్యం చేశారు. చేతగానితనం ఉన్నప్పుడు ఎన్నికలు బైకాట్ చేశారు." అని టీడీపీ నేత బీటెక్ రవి విమర్శించారు. కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే 'చనిపోయిన' ఓటర్ల తో చాయ్ తాగానంటూ తాజాగా 'ఎక్స్' వేదికగా ఓ వీడియో పోస్ట్ చేశారు. ఈ ప్రత్యేకమైన అనుభవాన్ని అందించినందుకు ధన్యవాదాలు అంటూ ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సజీవంగా ఉన్నప్పటికీ.. బిహార్ ముసాయిదా ఓటరు జాబితాలో 'మృతిచెందినట్లు'గా తేలిన పలువురు ఓటర్లను రాహుల్ గాంధీ దిల్లీలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు. అనంతరం సంబంధిత వీడియోను పోస్ట్ చేస్తూ "జీవితంలో అనేక ఆసక్తికర అనుభవాలు ఉన్నప్పటికీ.. 'చనిపోయిన' వారితో టీ తాగే అవకాశం ఎప్పటికీ రాలేదు. ఈ ప్రత్యేక అనుభవం కల్పించిన ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. పేర్కొంటూ ఈసీ ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. దాంతో ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గుజరాత్ వ్యక్తులు బిహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు. ఈ ఆరోపణలను భాజపా తిప్పికొడుతోంది. భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పేరు ఉందని, అలాంటి వారికి ఓటు హక్కు ఎలా వివాదాస్పద వ్యాఖ్యలు అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు.

## కె. వి. ఆర్. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ముగ్గుల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినిలు






కర్నూలు క్రీడలు ఆగష్టు 14 యువతరం న్యూస్: గురువారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా సెట్కూరు వారి ఆధ్వర్యంలో కె.వి.ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినీలు ముగ్గుల పోటీలలో కూడా దేశభక్తి ఉట్టిపడే విధంగా అద్భుతమైన ప్రతిభతో స్వాతంత్ర స్ఫూర్తిని నింపారని రీజినల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ ( ఆర్ఐఓ) జి.లాలేప్పా , సెట్కూరు సీఈవో కె.వేణుగోపాల్ అన్నారు. ముగ్గులలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులలో సృజనాత్మకత తో ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా ఆ లనాటి స్వాతంత్ర పోరాటం ను కూడా గుర్తు చేశారని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి సభియా పర్వీన్ మరియు కేవీర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రభు చరణ్ విద్యార్థినిలను కొనియాడారు. విజేతలకు స్వతంత్ర దినోత్సవ వేడుకలలో బహుమతి ప్రదానం చేయబడును. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రేష్మ అధ్యాపకులు, హిమబిందు సునీత శ్రీనివాసులు, రమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ ను పరిశీలించిన ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్






కర్నూలు క్రైమ్ ఆగష్టు 14 యువతరం న్యూస్: నేడు జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా కట్టుదిట్టమైన గట్టి భద్రత ఏర్పాట్లు చేశామని ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ గురువారం ఉదయం నిర్వహించారు. కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ కు ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ..స్వాతంత్ర్య వేడుకలకు ప్రముఖులు హాజరవుతున్న సంధర్భంగా ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసు నిఘా ను పటిష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు, సివిల్ , ఏ ఆర్ పోలీసు, హెూంగార్డ్సు , స్కౌట్ విద్యార్థులు, రెడ్ క్రాస్, సీనియర్ సిటిజన్స్, ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన ఆసుపత్రి ఎలక్ట్రిషన్ గ్రేడ్ - 1 వీరాస్వామిని పరామర్శించిన ఆసుపత్రి సూపరిండెంట్, డా.వెంకటేశ్వర్లు



కర్నూలు వైద్యం ఆగష్టు 14 యువతరం న్యూస్: ఆసుపత్రిలో ఎలక్ట్రిషన్ గ్రేడ్ - 1గా పనిచేస్తున్న వీరాస్వామి బ్రెయిన్ స్ట్రోక్ వల్ల చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధించిన హెచ్చోడిని ఆదేశించారు. వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట ఆసుపత్రి ఇన్చార్జి సిఎస్ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సి.ఎస్.ఆర్ ఎం ఓ, డా.పద్మజ, హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా





కర్నూలు టౌన్ ఆగష్టు 14 యువతరం న్యూస్: కర్నూల్ పట్టణం, డాక్టర్స్ కాలనీ, బాలురు ప్రభుత్వ కళాశాలలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు పలు కంపెనీల ద్వారా మెగా జాబ్ మేళా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి. ఏడాది పాలనలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 3 సార్లు జాబ్ మేళా నిర్వహించడంపై పాణ్యం యువతీ, యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశభక్తిని ప్రతిబింబించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని నింపుతుందని, గ్రామాల నుంచి నగరాల వరకు జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లయిమెంట్ అధికారి దీప్తి ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, మరియు ఉపాధ్యాయులు మరియు నిరుద్యోగ యువతి, యువకులు, పలు కంపెనీల సంస్థల మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉన్న అన్ని చెరువు లను నీటి తో నింపేలా చర్యలు తీసుకుంటున్నాం

### ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు కలెక్టరేట్ ఆగస్టు 14 యువతరం న్యూస్: ఈ ఏడాది జిల్లా లో ఉన్న అన్ని చెరువు లను నీటి తో నింపేలా చర్యలు తీసుకుంటున్నాం అని వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కు తెలియజేశారు.గురువారం సాయంత్రం విజయవాడ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి సాగునీటి సంఘాల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కర్నూలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు వంద శాతం పూర్తయ్యాయని తెలిపారు. తద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ 3,850 క్యూసెక్కుల నీరు వెళుతూ ఉందని తెలిపారు. అందువల్ల జిల్లాలో ఈ ఏడాది వ్యవసాయం అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం ఉమ్మడి జిల్లా లో 68 చెరువు లను మార్చి 31 వరకు నీటి తో నింపడం చేశామని, ఈ ఏడాది కూడా అదే విధంగా 68 చెరువులతో పాటు వాటితో అనుసంధానంగా ఉన్న చెరువులను నింపేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా భూగర్భ జలాలను పెంచే విధంగా చెక్ డ్యాములు, రాక్ ఫిల్ డ్యాం లు మంజూరు చేస్తున్నామని కలెక్టర్ సీఎం కు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కర్నూలు జిల్లాలో గ్రౌండ్ వాటర్ లెవెల్ గురించి ప్రస్తావిస్తూ గత సంవత్సరం భూగర్భ జల స్థాయి ఇదే నెల 8.57 మీటర్లు ఉండగా, ఈ నెల 7.80 మీటర్లు ఉందని, o0.77 మీ పెరిగిందని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కబీర్ బాషా, ఎస్ఈ బాలచంద్రా రెడ్డి, హెచ్ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య, ఇరిగేషన్ ఈఈ వెంకట్రాముడు,గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసులు, ఎల్ ఎల్ సి జిల్లా నీటి సంఘం అధ్యక్షులు టిప్పు సుల్తాన్, మాధవరం డిస్ట్రిబ్యూటర్ అధ్యక్షులు ఆనంత సేనా రెడ్డి, పెద్ద కడబూర్ అధ్యక్షులు రమాకాంత రెడ్డి మరియు నీటి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోటను బద్దలు కొట్టిన తెలుగుదేశం



### పులివెందుల 30 సంవత్సరాల చరిత్రను తిరగ రాసిన ఓటర్ దేవుళ్ళు

### పులివెందుల,ఒంటిమిట్ట లో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడం పై కూటమి నాయకుల సంబరాలు





డోన్ ప్రతినిధి ఆగష్టు 14 యువతరం న్యూస్: జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో పులివెందుల, ఒంటిమిట్ట నందు కూటమి అభ్యర్థులు గెలుపొందంతో డోన్ పట్టణంలో మస్సార్ ఆఫీస్ నందు పులివెందుల ఎన్నికల ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి పులివెందుల, ఒంటిమిట్టలో గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు గెలుపొందిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపుతూ... బాణా సంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి,అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, డోన్ పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధానకార్యదర్శి సిటి కేబుల్ కిరణ్,మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

### గత 77 ఏళ్లుగా రోడ్డు లేని 14 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న సంబంధిత గ్రామాల ప్రజలు

కర్నూలు కలెక్టరేట్ ఆగష్టు 14 యువతరం న్యూస్: ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. జిల్లాలో గత 77 సంవత్సరాల నుండి రహదారి సౌకర్యం లేని 14 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంబంధిత గ్రామాల ప్రజలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించాలన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రూ.120 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లు, కాలువలు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రోడ్డు లేని గ్రామాలు ఎన్ని ఉన్నాయి అని సర్వే నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. గత 77 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు 27 ఉన్నట్లు సర్వే లో తేలిందన్నారు. అదే విధంగా ఎంపీ, ఎమ్మెల్యే లు కూడా ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో 14 గ్రామాలకు మొదటి విడతలో రోడ్లు వేశామన్నారు. ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల, ఆస్పరి మండలం చెన్నంపల్లి, అట్టేకల్, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు, కర్నూలు మండలం బావాపురం, కోడుమూరు మండలం బైనాదొడ్డి, పత్తికొండ మండలం కురువులదొడ్డి, దేవకుంట, తుగ్గలి మండలం హుస్సేనాపురం, గూడూరు మండలం పొన్నెకల్, వెల్దుర్తి మండలం చిన్నకొలుములపల్లి, హెూళగుంద మండలం హెూన్నూర్ కొట్టాల, నెరణికి, కడ్లమాగి గ్రామాల్లో రూ.18 కోట్లతో 20 కిలోమీటర్ల మేరకు రోడ్లు వేశామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 10 గ్రామాల్లో రోడ్ల నిర్మాణం పనులు పూర్తయిందని, మిగిలిన 4 గ్రామాల్లో పురోగతిలో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిగిలిన 13 గ్రామాల్లో కూడా ఫేజ్ 2 కింద రోడ్ల నిర్మాణం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించినందుకు ముఖ్యమంత్రి వర్యులకు, ఉప ముఖ్యమంత్రి వర్యులకు మనమందరం కృతజ్ఞత తెలియచేయాలన్నారు. గత ఏడాది పల్లె పండుగ కార్యక్రమంలో 100 శాతం రోడ్ల పనులు పూర్తి చేసి కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది 8 వేల 500 ఫాం పాండ్ లను నిర్మిస్తున్నామని, రైతులు తమ పొలాల్లో 3 లేదా 5 సెంట్లలో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. వీటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని, పంటలు సాగు చేసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. అదే విధంగా మూగ జీవాల కొరకు 400 నీటి తొట్టెలను కూడా ఏర్పాటు చేశామని, పశువుల కొరకు గోకులం లను కూడా నిర్మించడం జరిగిందని, వీటన్నిటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఇవి కాకుండా మిషన్ పాట్ హెూల్ పథకం కింద ఆర్ అండ్ బి శాఖ ద్వారా ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను పూడ్చి వేయడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిన రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 14 గ్రామాల నుండి హాజరైన ప్రజలలో కొంతమంది ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద లేని రోడ్లు, బోర్ వెల్స్, శ్మశాన వాటికలు లాంటివి ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు కూడ తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కృతజ్ఞత లు తెలిపిన 14 గ్రామాల ప్రజలు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి సంబంధిత గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గూడూరు మండలం పొన్నెకల్ గ్రామస్థుడు జ్ఞాన దేవర రెడ్డి, కోడుమూరు మండలం బైనాదొడ్డి గ్రామస్థుడు రవి, హెూళగుంద మండలం హెూన్నూర్ కొట్టాల గ్రామస్తులైన ప్రసాద్, రాజా, కర్నూలు మండలం బావాపురం గ్రామస్తులైన కన్నయ్య, డానియల్ లు, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు గ్రామస్థుడు శ్రీనివాసులు, పత్తికొండ మండలం కురువులదొడ్డి గ్రామస్థుడు రవి కుమార్, పత్తికొండ మండలం దేవకుంట గ్రామస్థుడు రంగస్వామి, తుగ్గలి మండలం హుస్సేనాపురం గ్రామస్థుడు సుల్తాన్ లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వారి గ్రామాలకు రోడ్డు లేదని, తాము చదువుకునే రోజులలో సైకిల్ లో వెళ్లాల్సి వచ్చేదని, రోడ్డు సరిగా లేవని ఆటోలు కూడా వచ్చేవి కాదని, గర్భవతులను, ఆరోగ్యం సరిగా లేని వాళ్ళను ఆస్పత్రికి తీసుకెళ్లడం చాలా కష్టంగా ఉండేదని, రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డులు, ఇతర ప్రదేశాలకు తీసుకు వెళ్లేందుకు చాలా కష్టపడే వాళ్ళం అని తెలిపారు. ఇక పై ఇలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని, రోడ్డు సదుపాయం కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని గ్రామాల ప్రజలు కొనియాడారు. అనంతరం 14 గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డ్వామా పిడి వెంకటరమణయ్య, ఇంచార్జి పంచాయతీ రాజ్ ఎస్ మాదన్న, రిటైర్డ్ పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డి ఈ శ్రీనివాసులు, ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## 'డాగ్ షెల్టర్' ఏర్పాటుకు స్థల పరిశీలన



కర్నూలు మున్సిపాలిటీ ఆగష్టు 14 యువతరం న్యూస్: సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 'డాగ్ షెడ్' ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన డాగ్ షెల్టర్ ఏర్పాటుకు బస్తిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జననివాస ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఉండకూడదనే సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టి ఉంచుకుని, నగర శివార్లలో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## "యం.బి.బి.యస్ లో ఆల్ ఇండియా కోట అడ్మిషన్లు ప్రారంభం"




కర్నూలు వైద్యం ఆగష్టు 14 యువతరం న్యూస్: కర్నూల్ మెడికల్ కాలేజీ యందు మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ అడ్మిషన్లు 2025 - 26 ఆల్ ఇండియా కోట కింద నేడు ప్రారంభమయ్యాయి అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఌ% కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా కోట క్రింద కర్నూల్ మెడికల్ కాలేజీ యందు 37 సీట్లు కేటాయించారని అందులో నేడు 7 గురు విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారని, అల్ ఇండియా కోటా క్రింద ఈనెల 22 వరకు అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉందని వారు తెలిపారు.

# మోడీని ఎదిరించగల మొనగాడు రాహుల్ గాంధీ

### మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు

కర్నూలు విద్య ఆగస్టు 14 యువతరం న్యూస్:ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి ఆరోపణల బండారాన్ని బయట పెట్టి దేశ ప్రజల పక్షాన నిలబడ్డ మొనగాడు రాహుల్ గాంధీ అని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులు సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ అవినీతిపరుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ పైన విమర్శలు చేసే ముందు గతాన్ని గుర్తు చేసుకోవాలని సుధాకర్ బాబు ఎద్దేవా చేశారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీ పాలన కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ మోడీ అవినీతి బండారాన్ని బయట పెట్టి దేశ ప్రజల పక్షాన నిలబడుతుంటే, నీలాగా తాడేపల్లి, బెంగళూరు ప్యాలెస్ లలో దాక్కోలేదని, ఒకటిన్నర సంవత్సరం అవుతున్న మోడీ గురించి మాట్లాడానికి ధైర్యం లేని నీవు రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతావా అని ఎద్దేవా చేశారు. కూటమి నాయకులే ఈవీఎంల వల్ల గెలిచామని చెప్పుకుంటున్నారని అయినా జగన్ కు వారిని ఎదిరించే సత్తా లేదని మోడీని వ్యతిరేకిస్తే మరుసటి రోజు జైల్లో ఉంటాడని బెయిల్ రద్దు చేయిస్తారనే భయమని తెలియజేశారు. ఒక సందర్భంలో చంద్రబాబు నాయుడు కూడా మోడీని ధైర్యంగా విమర్శించారని ఆ ధైర్యం కూడా జగన్ మోహన్ రెడ్డి కి లేదని, మోడీని విమర్శించకుండా ఉండటానికి కారణమేమిటని, ప్రజల కోసం ప్రజల పక్షాన రాహుల్ గాంధీ పోరాడుతున్నారని రాహుల్ గాంధీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అంది వచ్చిన ప్రధాని పదవినే తృణప్రాయంగా తిరస్కరించి ప్రజాస్వామ్య బద్ధంగా ప్రధాని కావాలన్నది ఆయన ఆశయమని, రాహుల్ గాంధీ అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నడుస్తున్నారని మోడీని విమర్శించే మొనగాడు రాహుల్ గాంధీ మాత్రమే అని రాహుల్ గాంధీ %శ్రీ%పైన విమర్శలు చేస్తే మీ బండారం బయట పెట్టవలసి వస్తుందని విమర్శించారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం



మాదిగ మాట్లాడుతూ మా జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ని, మాణిక్యం ఠాగూర్ ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని, ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని కాంగ్రెస్ కు అజెండా లేదని చెప్పడానికి నీకు సిగ్గులేదా అని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ప్రశ్నించారు. మీ వైసీపీ అజెండా లిక్కర్ మాఫియా, ఇసుక దంద, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పథకాలను రద్దు చేయడమే మీ ఏజెండా అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిన్నింటి వాసాలు లెక్కిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

# కెనరా విద్యా జ్యోతి పథకం పేరున ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థినులకు ఆర్థిక సహాయం



కర్నూలు ప్రతినిధి ఆగస్టు 14 యువతరం న్యూస్ : కెనరా విద్యా జ్యోతి పథకం పేరున కెనరా బ్యాంక్ ప్రతి సంవత్సరం 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఎస్సీ ఎస్టీ మెరిట్ విద్యార్థినిలను ఎంపిక చేసి భారతదేశవ్యాప్తంగా ఉన్న కెనరా బ్యాంకు శాఖల ద్వారా ప్రతిభావంతలైన ఎస్సి , ఎస్టి విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందిస్తుందని కెనరా బ్యాంక్ కర్నూల్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ తెలియజేసారు. అమ్మాయిల విద్యాభివృద్ధి దేశ ప్రాధాన్యత అయితే ఈ లక్ష్యాన్ని సాధించడానికి కెనరా బ్యాంక్ కట్టుబడి ఉంది అని తెలియజేసారు. ఈ విద్యా సంవత్సరానికి గాను, ఎంపిక చేసిన విద్యార్థినిలను కెనరా బ్యాంక్ స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ బ్రాంచి నందు స్కాలర్షిప్ అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీదేవి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కెనరా విద్యా జ్యోతి పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఎస్సీ ఎస్టీ మెరిట్ విద్యార్థిని ల కు ఈ పథకం ద్వారా స్కాలర్ షిప్ అందించడం విద్యా ప్రోత్సాహానికి, అమ్మాయిల భవిష్యత్తు నిర్మాణానికి తోడ్పడుతుంది అని కొనియాడారు. గతం లో పేద ప్రతిభావంతురాలైన య సి విద్యార్థిని కి కలెక్టర్ ఆద్వర్యం లో ఒక లాప్ టాప్ కూడా కెనరా బ్యాంకు వారు అందించారని సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ శంకర్, చైతన్య శివరాజ్ తదితరులు హాజరయ్యారు.

# ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి టి.జి భరత్

కర్నూలు రూరల్ ఆగష్టు 14 యువతరం న్యూస్: కర్నూలు నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, డీఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐతో పాటు నగరంలోని పోలీస్ స్టేషన్ల సీఐలతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నగరం విస్తరించి రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందన్నారు. ఓల్డ్ టౌన్‌తో పాటు సిటీలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. దీన్ని పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఓల్డ్ సిటీలో వన్‌వే పెట్టడంతో పాటు వన్ సైడ్ పార్కింగ్ పెట్టాలని చెప్పారు. ఆటోల లైన్ సపరేట్‌గా పెట్టాలన్నారు. ఇందుకోసం అవసరమైన మార్కింగ్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఇక ప్రధాన రోడ్లలో తోపుడుబండ్ల వల్ల ట్రాఫికు ఇబ్బంది కలగకుండా వారికి కేటాయించిన ప్రాంతాల్లోనే అమ్ముకునేలా మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. నగరంలోని రెడ్‌జోన్ లిస్టును పోలీస్ శాఖకు అందించి ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్





కమిషనర్‌కు చెప్పారు.ఆర్టీసీ బస్సులను సిటీలో నుండి కాకుండా సిటీ బయట వెళ్లేందుకు ప్రణాళిక తయారుచేయాలని ఆర్టీసీ ఆర్.యం శ్రీనివాసులుకు చెప్పారు. అన్ని బస్సులు ఒకేసారి బయటకు రాకుండా కొన్నింటిని సిటీలో నుండి మరికొన్నింటిని సిటీ బయట నుండి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై నగరంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఇక సర్కిల్స్ వద్ద అవసరమైనంత స్థలాన్ని ఉపయోగించుకొని వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీతో మాట్లాడారు. వైన్ షాపులు ఉన్న ప్రాంతాల్లో పబ్లిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలన్నారు. వీటన్నింటిపై ప్రణాళిక తయారుచేసుకొని పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. త్వరలో మరోసారి సమావేశమై పురోగతిపై చర్చిద్దామని మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో డిటిసి శాంతకుమారి పాల్గొన్నారు.

# తాగునీరు, సాగునీరు అందించేందుకు నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నాం

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా





కర్నూలు కలెక్టరేట్ ఆగస్టు 14 యువతరం న్యూస్: జిల్లాలో ప్రజలు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం (ఆర్ఆర్ఆర్) పథకం అమలుకు సంబంధించిన జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం (ఆర్ ఆర్ ఆర్) నిధుల తో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం (ఆర్ఆర్ఆర్) పథకం కింద చెరువులు, జలాశయాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి వనరులకు మరమ్మత్తులు పునర్నిర్మాణం మరియు పునరుద్ధరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో మరమ్మతులు అవసరమైన నీటి వనరులు గుర్తించాలని జలవనరుల శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.. ఆ మేరకు జిల్లాలో రూ.167 కోట్ల అంచనా వ్యయంతో 137 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ నివేదికను జిల్లా కమిటీ ఆమోదించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం జరుగుతోందని కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకటరమణయ్య, ఈ ఈ వెంకట రాముడు, ఈ ఈ వెంకట రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ మరియు ఇరిగేషన్ డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో 45 సంవత్సరాల తర్వాత

### ప్రజాస్వామ్యం గెలుపు
### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడమే నిదర్శనం
### డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ప్రతినిధి ఆగష్టు 14 యువతరం న్యూస్: పులివెందులలో 45 సంవత్సరాల తర్వాత ప్రజాస్వామ్యం గెలిచిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడమే నిదర్శనమని డీసీసీబీ చైర్మన్‌మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు పులివెందుల ఒంటిమిట్ట మండలాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించిన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారుపులివెందుల జడ్పిటిసి స్థానంలో టిడిపి అభ్యర్థి లతా రెడ్డి 6050 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారని తెలిపారు అలాగే ఒంటిమిట్ట జెడ్పిటిసి స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కృష్ణరెడ్డి 6267 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు సూర్య నారాయణ రెడ్డి తెలిపారు పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది అహంకారానికి అభివృద్ధికి జరిగిన ఎన్నికలు మన విజయం సాధించిన పులివెందల ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థులు పులివెందులలో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ అభ్యర్థి పులివెందుల కోట బద్దలైంది ఒంటిమిట్ట ,పులివెందుల జడ్పిటిసి ఉపఎన్నికలు అహంకారానికి అభివృద్ధికి మధ్య జరిగిన ఎన్నికలనీ పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని పులివెందుల కోట బద్దలైందని పులివెందుల వైసిపి అభ్యర్థి డిపాజిట్లు కోల్పోవడం జగన్మోహన్ రెడ్డి అహంకారానికి పరాకాష్ట అని ఆయన అన్నారు బద్వేల్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో జగన్ ది బలుపు అనుకున్నామని కానీ అది వాపు అని ఎన్నికలతో తెలిసిపోయిందని ఆయన ఎద్దేవ చేశారు గత ప్రభుత్వంలో కనీసం నామినేషన్ కూడా వేయకుండా దౌర్జన్యం దాడులు చేశారని ఆ విధంగా వారు గెలిచారని ఇప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికలు జరిపితే చతికిల పడ్డారని అన్నారు పులివెందులలో 40 సంవత్సరాలుగా ఓటు వేయలేదని అక్కడి ప్రజలు వాపోయారని ఇప్పుడు మేము ఓటు వేశామని చాలా ఆనందంగా ఉందని చెప్పారని అన్నారు ప్రజలు బుద్ధి బాగా చెప్పారని ఇప్పుడైనా జగన్మోహన్ రెడ్డి వారి నాయకులు బుద్ధి తెచ్చుకుని నడుచుకోవాలన్నారు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కుట్రలు పన్నరని కానీ ప్రజలు తిప్పుకొట్టి అఖండ మెజార్టీ ఇచ్చారని అన్నారు రానున్న ఎన్నికల్లో పులివెందులలో జగన్ కూడా డిపాజిట్



రాకుండా చేస్తామని అన్నారు ఈ విజయం పట్ల ప్రజలు టిడిపి కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని సూర్య నారాయణ రెడ్డి అన్నారు

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు డీఈఐసీతో పిల్లలకు చక్కని భవిష్యత్తు

### కర్నూలు వైద్యం ఆగష్టు 14 యువతరం న్యూస్: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ




కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందు (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ %-% డిఈఐసి) జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం(డీఈఐసీ) ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. భవిష్యత్తు చీకటి కాదు.. చిన్నారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత చికిత్స అందిస్తున్నారని అన్నారు.ఆసుపత్రి లోని జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం(డీఈఐసీ) ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. స్థానికంగా ఉన్న జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ప్రతి నెలా డీఈఐసీ కేంద్రంలో ఎదుగుదల లోపం, వైకల్యం, తదితర సమస్యలతో నమోదు అవుతున్న పిల్లల వివరాలు, వారికి అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన బాలలకు డీఈఐసీ సెంటర్ ద్వారా ఉన్నత ఆసుపత్రిల్లో ఆపరేషన్లు చేయించి వారి లోపాన్ని సవరిస్తారని తెలిపారు. పుట్టిన వెంటనే పిల్లల్లో ఏమైనా లోపాలు ఉంటే గమనించి డీఈఐసీ ద్వారా చికిత్స అందించి సవరణ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సిఎస్ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సి.ఎస్.ఆర్ ఎం ఓ, డా.పద్మజ, హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, డిఇఐసి, మెడికల్ ఆఫీసర్, డా.సుజన, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల లో ప్రజా విజయం...!

### స్వచ్ఛందంగా, ప్రజలు ఇచ్చిన,జడ్పీటీసీ గెలుపు




అమడగూరు ఆగస్టు 14 యువతరం న్యూస్ : ఉమ్మడి కడప జిల్లా లోని పులివెందుల, ఒంటిమిట్మండలలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రజా విజయం సాధించిందని శ్రీ సత్య సాయి జిల్లా టీడీపీ అమడగూరు మండల ప్రజలు బుధవారంహర్షం వ్యక్తం చేశారు. బుధవారం వెలువడిన జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై తెలియ పరుస్తూ గత ముప్పై ఏళ్లుగా పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా బయటకు పోలింగ్ బూతుకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోలేదని.. ఈ నెల పన్నెండవ తేదీన జరిగిన జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజా స్వామ్య పద్ధతి లో జరగటంతో టిడిపి పార్టీ అభ్యర్థులు పులివెందుల లతారెడ్డి, ఒంటి మిట్ట లో ముద్దుకృష్ణమారెడ్డి లు గెలుపు సాధించారని అన్నారు.. ఈ ఎన్నికల ఫలితాలు పై వైసీపీ అధ్యకులు జగన్ రెడ్డి కి , వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిద్ర పట్టదని అన్నారు.. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ తెలుసుకొని ప్రజలు తెలుగు దేశం పార్టీ ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికే కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని.. రేపు ఆగస్టు నెల పద ఐదున గురువారం రోజు మహిళలకు ఉచిత బసు ప్రయాణం కూడా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నారు అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, బిజెపి నాయకులు,మేకల శ్రీనివాసులు, రాజారెడ్డి, రామచంద్రారెడ్డి,అంగడి లచ్చి, కుమార్ రెడ్డి, డి నరసింహమూర్తి, డి కృష్ణ రెడ్డి, కార్యకర్తలు నాయకులు టపకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఐ టి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫిజికల్ ఏల్ పై ఆహ్వానిత ప్రసంగం కార్యక్రమం





బుక్కరాయసముద్రం ఆగస్టు 14 యువతరం న్యూస్: బుక్కరాయసముద్రం మండలంలోని రోటరీ పురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎస్ ఆర్ ఐ టి లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సిఎస్సి మరియు సిఎస్సి విభాగాలు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ సెల్‌తో కలసి కెరీర్ ఒపోర్ట్యూనిటీస్ ఇన్ ఫిసికల్ ఏల్ అనే అంశంపై ప్రత్యేక ఆహ్వానిత ప్రసంగాన్ని విజయవంతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమం ముఖ్యంగా రోబోటిక్స్‌పై దృష్టి సారించింది. ఫైనల్ ఇయర్ మరియు మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా. రూహి బాను మరియు ఫక్రుద్దీన్ మహమ్మద్ ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. వీరు జెడ్ ఏ ఎస్ అకాడమీ యూనివర్స్ లింగోఏ ల్ సహ వ్యవస్థాపకులు. డా. రూహి బాను యుకే నుండి పీహెచ్‌డీ చేసిన చార్టర్డ్ ఇంజనీర్ కాగా, ఫక్రుద్దీన్ మహమ్మద్ జేపీ మోర్గాన్, క్రెడిట్ సూస్సే, యు బి ఎస్ మరియు హెచ్ ఎస్ బి సి వంటి అంతర్జాతీయ సంస్థల్లో విశేష అనుభవం కలిగిన నిపుణులు. వీరిద్దరూ ఫిజికల్ ఎఐ లో ఉన్న అవకాశాలు, ముఖ్యంగా రోబోటిక్స్‌లో ఉన్న భవిష్యత్ వృత్తి అవకాశాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బాలకృష్ణ, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఎం. రంజిత్ రెడ్డి, విభాగాధిపతులు డా. పి. చిత్రలింగప్ప, డా. పి. వీర ప్రకాశ్, డా. ఎస్. భార్గవ రెడ్డి, మరియు డా. అనిల్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ సదస్సు విద్యార్థులకు ఫిజికల్ ఎఐ రంగంలోని వృత్తి మార్గాలను స్పష్టంగా అర్థం చేసుకునేలా చేయడంతో పాటు, విద్య మరియు పరిశ్రమ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో తోడ్పడింది. విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలనే కళాశాల నిబద్ధతకు ఇది మరో ఉదాహరణగా నిలిచింది.

# కలమల్ల వద్ద రోడ్డు ప్రమాదం

### మృతి చెందిన కుటుంబాలకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే డా. సుధీర్ రెడ్డి





యర్రగుంట్ల ఆగస్టు 14 యువతరం న్యూస్:యర్రగుంట్ల మండలం కలమల్ల ఆర్టీపీపి సమీపంలో ఈ రోజు ఉదయం జరిగిన భయంకర రోడ్డు ప్రమాదంలో కోసినేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాద ఘటన తెలిసిన వెంటనే జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డా. సుధీర్ రెడ్డి అక్కడకు చేరుకుని, మృతి చెందిన మహిళల కుటుంబాలను పరామర్శించారు. గాయపడిన వ్యక్తి కుటుంబాన్నీ ఓదారుస్తూ, లారీ యజమానితో నేరుగా మాట్లాడి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.

# యర్రగుంట్ల పీహెచ్సీపై జోనల్ మలేరియా అధికారుల ఆకస్మిక తనిఖీ



యర్రగుంట్ల, ఆగస్టు 14 యువతరం న్యూస్:జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ భాషా ఎర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ల్యాబ్, ఫార్మసీ, వార్డులను పరిశీలించి, మలేరియా పాజిటివ్ కేసులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా అని ధ్రువీకరించడంతో పాటు, ఏదైనా లోపం ఉంటే వెంటనే తనను సంప్రదించాలని సూచించారు.వర్షాకాలం ప్రారంభం కావడంతో జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయని, మలేరియా సహా ఇతర వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీలో ఆరోగ్య విస్తరణ అధికారి నిత్య పూజయ్య, హెల్త్ అసిస్టెంట్ ఓబులేసు, ల్యాబ్ టెక్నీషియన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. పీహెచ్సీ కార్యక్రమంలో డాక్టర్ జోత్స్న, సూపర్వైజర్ ఓబులేసు, ఎంపీహెచ్వో రవిశంకర్ రాజు, ఫార్మసిస్ట్ రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



బుక్కరాయసముద్రం ఆగస్టు 14 యువతరం న్యూస్: ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా శింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి, మొక్కను అందజేశారు.

## వరద ముంపు ప్రాంతాలపై అధికారులు అప్రమత్తతతో ఉండాలి



రేపల్లె (బాపట్ల జిల్లా)ఆగస్టు 14 యువతరం న్యూస్: వరద ముప్పు ప్రాంతాలపై అధికారులు అప్రమత్తతతో ఉండాలని తహసిల్దార్ మార్ల శ్రీనివాసరావు సూచించారు. రేపల్లె మండలంలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న వరద ముంపు ప్రాంతాలపై గురువారం మండల స్థాయి అధికారులతో తాసిల్దార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలపై ఆయన పలు సూచనలు చేశారు. అందులో ముఖ్యంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న , ప్రజలందరినీ రిహాబిలిటేషన్ సెంటర్ లకి తరలించి అక్కడ వారికి కనీస వసతులు కల్పించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ముంపు ప్రాంతాల్లో ఏ విధమైన అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని అందుకు ఆయా పంచాయతీ అధికారులు పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ కి కాల్ చేసి వరద ఉధృతి పైన ఎప్పటికప్పుడు రిపోర్ట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ ఐ రాంబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొలవలి రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేసిన

ఎడిఏ, కె రామ మోహన్ రెడ్డి మరియు యమ్ ఏ ఓ, మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



ముద్దనూరు ఆగస్టు 14 యువతరం న్యూస్: ముద్దనూరు మండలంలోని కొలవలి గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం క్రింద యల్ ఆర్ జి 52 రకం కంది విత్తనాలను ఉచితంగా ఏడీఏ కె.రామ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎడి ఏ కె.రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉచితంగా కంది విత్తనాలు తీసుకున్న రైతులు విత్తనం వేసి పంట నమోదు చేయించుకోవాలి అన్నారు.ప్రతి రైతు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి అన్ని రకాల పథకాల గురించి అవగాహన పొందాలన్నారు.పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. కంది విత్తనాలను చిరుసంచుల పథకం క్రింద ఒక్కొక్కరికి 4 కిలోల చొప్పున గ్రామంలో 55 మంది రైతులకు కంది ప్యాకెట్లు అలాగే 5 మంది రైతులకు జొన్న విత్తనాల ప్యాకెట్లు ను పంపిణీ చేసినట్లు తెలిపారు.రైతులకు నిత్యం అందుబాటులో ఉండి సేవలందించడమే తమ ధ్యేయం అన్నారు.ప్రతి రోజు రైతులతో మమేకమై సాగులో సలహాలు అందిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి తద్వారా అధిక ఆదాయం పొందేటట్లు తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు.జింకు, జిప్సం సూక్ష్మ పోషకాలు కావాల్సిన రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు యస్.లక్ష్మీ సింధూర మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పేస్ కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

డివైఎఫ్ఐ



ప్రొద్దుటూరు ఆగస్టు 14 యువతరం న్యూస్: ప్రొద్దుటూరు పట్టణంలోని ఎర్రగుంట్ల బైపాస్ వద్ద ఉన్న పేస్ కాలేజీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు మేరీ కుమార్,విశ్వనాథ్ లు తెలిపారు.గురువారం నాడు ప్రొద్దుటూరు కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీ పిల్లలను డాక్టర్లను చేస్తామని మాయమాటలు చెప్పి జిల్లా వ్యాప్తంగా పెద్ద పెద్ద హోర్డింగులు తో భారీ ప్రచారాలు నిర్వహించి లక్షల రూపాయలు ఫీజుల పేరుతో డబ్బులు తల్లిదండ్రుల వద్ద వసూలు చేసి ఇప్పుడు గత కొద్ది రోజులుగా యాజమాన్యాల మధ్య విభేదాలు వస్తే బోర్డు తిప్పేసి విద్యార్థుల జీవితాలతో కాలేజీ యాజమాన్యం ఆడుకుంటున్నాది అన్నారు.తక్షణమే జిల్లా విద్యా శాఖాధికారులు జోక్యం చేసుకొని విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని అలాగే విద్యార్థుల భవిష్యత్ తో ఆటలాడిన పేస్ కాలేజీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో తేజ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కలిసిన స్నేహితులు









వెల్దుర్తి ఆగస్టు 14 యువతరం న్యూస్: వెల్దుర్తి పట్టణానికి చెందిన తమ చిన్ననాటి స్నేహితుడు సన్నితి జ్ఞానేశ్వరయ్య కుమారుడు సన్నితి సిద్ధార్థ వివాహానికి స్నేహితులు కలవడం గమనించదగ్గ విషయం. డోన్ లో జరిగిన ఈ వివాహ వేడుకల్లో ఎక్కడెక్కడో నివసిస్తున్న స్నేహితులు అందరూ కలవడం జరిగింది.

# ఏపీ కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటిన గిరిజన ముద్దుబిడ్డ

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 19 ర్యాంకు ఎస్టీ

క్యాటగిరి ఉమ్మడి అనంతపురం జిల్లా టాపర్

అమడగూరు ఆగస్టు 14 యువతరం న్యూస్: అమడగూరు, బుక్క పట్నం మండలం అగ్రహారం పంచాయితీ మదిరే బైలు తండాలో ఉండే మూడే బాలు నాయక్ రెండవ కుమారుడు యం, పవన్ నాయక్ ఏపీ కానిస్టేబుల్ ఫలితాల్లో 200 మార్కులకు గాను 147 మార్కులు సాధించి ఓపెన్ క్యాటగిరిలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు, 1వ, తరగతి నుండి పదవ, తరగతి వరకు గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్నాడు తర్వాత ఇంటర్ బైపిసి గ్రూప్ తీసుకొని 1000, మార్కులకు గాను 910 మార్కులు సాధించారు తర్వాత బీటెక్లో సివిల్ ఇంజనీరింగ్ లో 80 శాతం మార్కులు సాధించారు

| | | |
|---|---|---|
| 13 | [illegible] | DUDEKULA VALIBASHA |
| 14 | 4163577 | VADABALIJA VIKRAM |
| 15 | 4105118 | PALLA RAVI |
| 16 | 4224874 | KADINTI VAMSI KRISHNA |
| 17 | 4044190 | VEPARALLA RAVINDRA |
| 18 | 4105194 | TALARI UPENDRA |
| 19 | 4133250 | MUDE PAVAN NAIK |
| 20 | 4061173 | NAVAGONDLA SUBBARAY |
| 21 | 4014724 | MAJJIGA PREM KUMAR |
| 22 | 4055689 | VELPULA RAMAKRISHNA |
| 23 | 4317689 | KOLLI THOTASATYANARA |
| 24 | 4115657 | MADDELA PUNEETHA |
| 25 | 4068733 | MUNAKALA JANARDHAN |
| 26 | 4139934 | BANDEPPA GARI HANUMA |

**పవన్ తల్లి తండ్రి గురించి తెలుసుకుందాం:**

తండ్రి మూడే బాలు నాయక్, తల్లి తండ్రి వ్యవసాయం చేస్తూ మరియు కూలి పనులు చేస్తూ వచ్చిన డబ్బుతో బీటెక్ వరకు చదివించారు బీటెక్ పూర్తి చేసుకున్న పవన్ ఏదైనా కంపెనీలో ప్రైవేట్ జాబ్ చేసుకోవాలని అనుకున్నాడు తన తండ్రికి ప్రైవేట్ జాబ్ అంటే ఇష్టం లేదు ఏదైనా గవర్నమెంట్ ఉద్యోగం సాధించు అని పవన్ కి తండ్రి చెప్పేవాడు తండ్రి ఆశయాల కొరకు పవన్ విజయవాడలో హర్షిత్ కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్లు జాయిన్ అయ్యాడు రెండు నెలల గడిచాక సడన్ గా పవన్ తండ్రికి రాత్రి సమయంలో గుండెపోటు వచ్చి ఇంటి దగ్గర చనిపోయారు తండ్రి మరణించిన తర్వాత పవన్ కోచింగ్ సెంటర్ నుంచి ఇంటికి వచ్చేసారు ఇంతలోనే ఏపీ కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల అయింది పవన్ కోచింగ్ పోయి చదువుకోవాలని ఉండేది కానీ తండ్రి మరణించినందుకు ఇంట్లో ఆర్థికంగా ఇబ్బందిగా ఉండేది పవన్ ఇంటి దగ్గరే ఉండి బాధపడుతూ చదువుకుంటూ ఉండగా తన తల్లి అన్నయ్య ప్రోత్సాహంతో పాటు తన స్నేహితుల ప్రోత్సాహంతో మరలా విజయవాడలోని హర్షిత్ కోచింగ్ కి చదువుకోడానికి తిరిగి వెళ్ళాడు తన తల్లి మరియు అన్నయ్య రోజు కూలి పని చేస్తూ పవన్ కి చదువుకోడానికి డబ్బులు పంపేవారు అలాగే తన స్నేహితుడు కూడా చదువుకోవడానికి కొద్దిపాటి డబ్బులు సహాయం చేసేవారు తండ్రి లేకపోయినా నిరాశ పడకుండా రాత్రి పగలు కష్టపడి చదివి 200 మార్కులకు గాను 147 మార్కులు సాధించి హర్షిత్ పోషింగ్ సెంటర్ టాపర్గా నిలిచాడు తన తండ్రి లేకపోయినా తండ్రి ఆశయాలు,నెరవేర్చారు పవన్.తన జీవితంలో పడిన కష్టాల గురించి వివరిస్తూ బాగా ఉద్యోగానికి గురి అయినారు పవన్ ఇలా పట్టుదల



ఉంటే ఏదైనా సాధించవచ్చు అని పౌల్ ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని కోరుచున్నాము.

# స్లూయూస్ ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం

సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి

వీరశేఖర్



దేవనకొండ ఆగస్టు 14 యువతరం న్యూస్: గుండ్లకొండ దగ్గర స్లూయూస్ ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి వీరశేఖర్ పేర్కొన్నారు.గురువారం సిపిఎం మండల కమిటీ బృందం పందర్ల పల్లె, గుండ్లకొండ, నల్లచలిమిల గ్రామాల దగ్గర హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలించారు.ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ గుండ్లకొండ దగ్గర నుంచి కోటకొండ చెరువు, మాచాపురం చెరువు వరకు కాలువ ద్వారా నీటిని తరలించడం వలన 12 గ్రామాల పరిధిలోని పదివేల ఎకరాలకు పైగా సాగునీరు అందించవచ్చని పది చెరువులకు నీటిని మళ్లించవచ్చని పేర్కొన్నారు గత వేసవిలో హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు సందర్భంగా పాణ్యం ,పత్తికొండ నియోజకవర్గం లలో స్లూయిజ్ ల ఏర్పాటు కొరకు ఆ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేల కృషి వలన దాదాపు 8 కి పైగా అయా ప్రాంతంలో స్లూయిజ్ లో ఏర్పాటు కొరకు అనుమతి ప్రభుత్వం నుండి తెచ్చుకున్నారని అయితే ఆలూరు నియోజకవర్గం లో ఒక్క స్లూయిజ్ కు కూడా అనుమతి ఇవ్వకపోవడం నియోజకవర్గ ప్రజానీకం పట్ల వివక్ష చూపడమేనని పేర్కొన్నారు, దాదాపు 15 సంవత్సరాలకు పైగా ఈ ప్రాంత ప్రజలు రాజకీయాలకు కతీతంగా వివిధ సందర్భాలలో వారు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు కూడా విజ్ఞప్తి చేసుకున్నారని అయితే స్లూయిజ్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కపెడుతున్నాయని విమర్శించారు, గుండ్లకొండ, గుడిమరాళ్ల, బంటుపల్లి, బేతపల్లి, చెలిమిచిలిమిల, బండపల్లి, కోటకొండ, మాచాపురం ,బుర్రకుంట, వెంకటాపురం ,పల్లె దొడ్డి గ్రామాలకు ఈ స్లూయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా సాగునీరు వచ్చేటువంటి అవకాశం ఉందని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని స్లూయిజ్ ఏర్పాటుకు ,కాలువ నిర్మాణం కోసం ప్రయత్నించాలని వారువిజ్ఞప్తి చేశారు సాగునీరు లేకుంటే మండలంలోని పైతట్టు గ్రామాలు ,ఆయా గ్రామాల పరిధిలోని సాగు భూములూ బీడు భూములుగా మారే అవకాశం ఉందని ,ఇప్పటికే వ్యవసాయం భారమై గ్రామాలు విడిచి పట్టణాలు కూలీలుగా వెళ్లేటువంటి ప్రక్రియ మొదలయిందని ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి అవకాశంలో ఉన్న, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను ఉపయోగించుకోవాలని తద్వారా తమ పేరును శాశ్వతంగా మండలం లో నిలుపుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .ప్రభుత్వం వైఖరికి ఇలాగే కొనసాగితే, మండలం పట్ల నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో మండలంలో సాగునీటికై, గుండ్లకొండ దగ్గర స్లూయూజ్ కోరకు, పంట కాలవలు నిర్మాణం, హంద్రీనీవా పెండింగ్ పనుల పూర్తి కై సిపిఎం పార్టీ ప్రజల ను ఐక్యం చేసి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్ భాషా,సూరి మహబూబ్ బాషా,డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర, అనిల్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వీరేంద్ర నాయుడు సిఐటియు నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ఒక సామాజిక బాధ్యత

మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్

రక్తదానం మనిషికి దేవుడు ఇచ్చిన గొప్పవరం

భాష్యం ప్రిన్సిపల్ ఉమాదేవి

పులివెందుల ఆగస్టు 14 యువతరం న్యూస్: రక్తదానం ఒక సామాజిక బాధ్యత అని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని భాష్యం పాఠశాలలో చైర్మన్ భాష్యం రామక్రిష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ వారి ఆదేశాల మేరకు గురువారం ముందస్తు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి సమక్షంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, ప్రిన్సిపల్ ఉమాదేవి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ శిబిరం లో పాఠశాల పేరెంట్స్ దాదాపు 40 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ.. రక్తదాన కార్యక్రమం ప్రతిఒక్కరు ఒక సామాజిక బాధ్యత గా భావించి రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ.. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితి లో ఉన్నవారికి ప్రాణదానం చేసే ఈ అవకాశం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని కావున ప్రతి ఒక్కరు రక్తదానం తో ప్రాణదాతలు అయ్యేందుకు సిద్ధం గా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వయసు వారి నుండి 60 సంవత్సరాలు వయసు వరకు ఆరోగ్యం గా ఉన్న ఎవరైనా ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. అనంతరం రక్తదానం చేసిన పేరెంట్స్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో వైఇఎస్ ఆర్గనైజషన్ ఫౌండర్ వీర నారాయణ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, రక్తనిధి





సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు జెండా పండుగకు సర్వం సిద్ధం



ఏర్పాట్లను పూర్తి చేసిన జిల్లా అధికారులు

పరేడ్ గ్రౌండ్ లో జెండాను ఆవిష్కరించనున్న

గౌ. రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు

మరియు పెట్టుబడుల శాఖా మంత్రి మరియు

జిల్లామంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి

అలరించనున్న సాంస్కృతిక ప్రదర్శనలు,

ఆకట్టుకోనున్న శకటాలు

నంద్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా 79వ

భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో ఆగస్టు 14 యువతరం న్యూస్: నేడు 15న శుక్రవారం ఉదయం నంద్యాల జిల్లా కేంద్రంలోని పి.ఎస్.సి %డ% కె.వి.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నంద్యాల జిల్లా కేంద్రం పి.ఎస్.సి %డ% కె.వి.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ



కాలేజ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ వేడుకలకు రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖా మంత్రి మరియు జిల్లామంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరిస్తారు.

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల వివరాలు:**

ఉదయం 8:55 గంటలకు నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆగమనము.

08:57 - కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆగమనం.

09.05 - ముఖ్య అతిథి గౌ.రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖా మంత్రి మరియు జిల్లామంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి ఆగమనము మరియు జాతీయ పతాకావిష్కరణ.

09:10 - సాయుధ దళ పరిశీలన

09:20 - గౌ. మంత్రివర్యుల సందేశం.

09:40 - సాయుధ దళాల కవాతు.

09:55 - స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పురప్రజలు ఆహ్వానితులను కలిసి అభినందనలు తెలియజేయుట.

10:00 - వివిధ ప్రభుత్వ శకటముల ప్రదర్శన.


10:30 - బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు.

11:15 - అవార్డులు మరియు ప్రశంసా పత్రాల ప్రదానం.

11:55 - ముఖ్య అతిథి వివిధ శాఖల స్టాళ్లు సందర్శన, ఆస్తుల పంపిణీ.


12:00 గంటలకు జాతీయ గీతంతో కార్యక్రమం ముగింపు.

ఈ వేడుకలలో జిల్లా నందలి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆ



ప్రకటనలో పేర్కొన్నారు.

# 2014 నుండి 2019 లో ఉన్న ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన గుత్తిందారులకు బిల్లులు అందజేసిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి







డోన్ ప్రతినిధి ఆగస్టు 14 యువతరం న్యూస్: 2014 నుండి 2019 సంవత్సరాల మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో, ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన గుత్తేదారుల బిల్లులను అనంతర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెల్లించకుండా నిలిపివేయడం వలన గుత్తేదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ బిల్లులు అందని గుత్తేదారులను గుర్తించి, వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చెల్లింపులు చేయడానికి అనుమతి ఇచ్చింది. ఈ మేరకు డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, సంబంధిత గుత్తేదారులకు పేస్లిప్పులను పంపిణీ చేశారు. చెల్లింపులు అందుకున్న గుత్తేదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు డోన్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా డోన్ పట్టణంలో ఎద్దుల కాటన్ నూతన పదవ బ్రాంచ్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సినిమా హీరో సుమన్ ప్రారంభించారు. అనంతరం మీడియా ద్వారా హీరో సుమన్ మాట్లాడుతూ.... ఎద్దుల కాటన్ వ్యవస్థాపకుడు ఎద్దుల మహేశ్వర్ రెడ్డి మొదటి బ్రాంచ్ డోన్ లో ప్రారంభోత్సవానికి ఆయన బ్రాంచ్ పై తనకు పూర్తి నమ్మకం ఉందని ప్రతి ఒక్కరు ఎద్దుల కాటన్ ఎద్దుల కాటన్ బట్టలు తీసుకోవచ్చని ఈ బ్రాంచ్ లో ఎటువంటి మోసాలు ఉండవని అలాగే ప్రతి ఒక్కరూ చదువు వైద్యం ఎంతో ముఖ్యమని ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉచితంగా వీటిని అందిస్తే సమాజం ఎంతో బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రేక్షకులు సుమన్ అభిమానులు వేలాదిమంది తరలివచ్చారు.

# ప్రపంచ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా నిరంకుశత్వ, అరాచక, రౌడీ రాజకీయాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును, రాష్ట్ర ప్రజలను కాపాడుతూ కోర్టుల్లో పోరాడుతోన్న న్యాయవాదులకు కృతజ్ఞతలు. న్యాయస్థానం చీకటిలో ఒక దీపమైతే, ఆ దీపాన్ని వెలిగించే వ్యక్తులు న్యాయవాదులు



న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న న్యాయవాదులు.. నిష్కల్మషంగా పేద ధనిక తేడా లేకుండా అందరికీ సమన్యాయం చేస్తూ..వారు చేసే వృత్తి ని గౌరవిస్తూ.... ఆ సందర్భంలో ఎన్ని ఆటుపోట్లు ఎదరైనా వెనుకంజ వేయకుండా వారిని నమ్మి వచ్చిన ప్రతీ ఒక్కరి జీవితాలకై పోరాడుతున్న న్యాయ వాద్యులందరికి అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవ శుభాకాంక్షలు. మేకల రవి, లాయర్ ఆగస్టు 15 ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు.

# వైవిధ్యం.. కాపాడుకుందాం



ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ వికాస సమితి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 'వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం' అనే అంశంపై ప్రముఖ సినీ నటులు ప్రకాశ్‌రాజ్ చేసిన ప్రసంగం పాఠం. ఇంతమంది నిబద్ధత ఉన్న మహానుభావులు, మేధావులు కూర్చున్న ఈ సభలో ఏం మాట్లాడాలో నాకర్థం కావడం లేదు. నేనెక్కడికి వెళ్లినా కొందరికి ఇబ్బందిగా ఉంటుంది కదా? అందుకే, జయశంకర్ గారికి, ప్రకాశ్‌రాజ్‌కు ఏంటి సంబంధం? ఆయనను ఎందుకు పిలుస్తున్నారన్నారంట? అనేది వారి ప్రశ్న. అలా అడిగినవాళ్లకు జయశంకర్ గారు అర్థం కాలేదు, నేను కూడా అర్థం కాను. మా ఇద్దరిదీ భావజాల బంధమే. అంతే తప్ప ఇంకేముంటుంది? ఈ రోజు కొందరు వక్తలు.. జయశంకర్ సార్ ఉండి ఉంటే స్వరాష్ట్రంగా తెలంగాణను చూడగలిగేవారు అన్నారు. ఈ మాటలు వింటుంటే నాకు తమిళ్‌లో పుదుమైపిత్తన్ అనే ఒక కవి మాటలు గుర్తొచ్చాయి. ఒక గుడి ముందు వెలుగుతున్న దీపానికి జనాలు నమస్కరిస్తుంటే పుదుమైపిత్తన్ ఒక అగ్గిపుల్లకు నమస్కారం చేశాడంట. ఎందుకనడిగితే.. వెలిగే జ్యోతికన్నా, వెలిగించిన అగ్గిపుల్ల పెద్దది కదా అన్నాడంట. అంటే, ఈ రోజు వెలుగుతున్న తెలంగాణ జ్యోతి ఏదైతే ఉందో.. దానికి అగ్గిపుల్ల జయశంకర్ సార్. ఈ రోజు ఆయన జయంతి రోజు మనమిక్కడ కలిశాం, ఆయన గురించి మాట్లాడుతున్నాం, ఆయన స్మరణ చేస్తున్నామంటే ఆయన తెలంగాణకు కారణమైన అగ్గిపుల్లే. ఈ వేదిక నుంచి నేను జయశంకర్ సార్ గురించి మాట్లాడుదామంటే.. ఆయనతో గడిపినవాళ్లు, కలిసి ప్రయాణం చేసినవాళ్లు అంతా మాట్లాడేశారు. ఇంకేదైనా కొత్తగా చెప్పాలంటే గూగుల్ సెర్చ్ చేయాలి. ఆ సంగతి అలా వదిలేస్తే నాకొక సబ్జెక్ట్ ఇచ్చారు మాట్లాడమని. భయమేసింది ఆ సబ్జెక్ట్ చూసినపుడు. అదేమంటే 'వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం'. ఎక్కడో కర్ణాటక నుంచి వచ్చాను సర్. తెలుగులో ఇట్లాంటి టైటిల్ ఇస్తే ఏంజేయాలి నేను? నాకేదో పెద్ద బ్రేకింగ్ న్యూస్‌లా వినపడిందది. కానీ ఆలోచిస్తే లేటెస్ట్ న్యూస్ కాదిది. వైషమ్యాల సుడిలో భారతం.. వైవిధ్యత.. అనేది లేటెస్ట్ న్యూస్ కాదు. చాలా పాత న్యూస్. మనం పేపర్ తీస్తే చూస్తాం కదా? వరద వచ్చి హైదరాబాద్ చెరువులా అయిపోయింది. లేటెస్ట్ న్యూసే, కానీ పాత న్యూసే. రెండేండ్ల కింద కూడా ఇలాగే ఉంది. ఎవ్వరో ఒక రైతు తన పిల్లల్ని , భార్యను చంపి తను ఆత్మహత్య చేసుకున్నాడు. లేటెస్ట్, బ్రేకింగ్ న్యూస్. లేటెస్ట్ న్యూస్ కాదిది. ఎవరో ఇద్దరు వేరే కులపోల్లు, ఆ జాతి, ఈ జాతి లేదు.

ప్రేమించుకున్నారు, పెండ్లి చేసుకున్నారు. ఊరోళ్లందరూ వెళ్లి వాళ్లను చంపేశారు. బ్రేకింగ్ న్యూస్ అంటారు. బ్రేకింగ్ న్యూస్ కాదది. రెండు సంవత్సరాల ముందు విన్నాం. పది సంవత్సరాల ముందు విన్నాం. మా నాన్న విన్నాడు, మా తాత విన్నాడు. ఆ దృశ్యాలు అప్పుడు కూడా చూశారు. ఇప్పుడు టీవీలో చూస్తున్నాం కదా? అది అప్పుడు కూడా చూశారు. అలాగే ఇది కూడా. వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం ఉంది కదా? అది బ్రిటిష్ వాళ్ల నుంచి, వాళ్ల ముందు నుంచి కూడా ఉంది. కానీ, ఇంకా మీరు ఇతిహాసం చూస్తే యావత్ ప్రపంచంలో, మానవ వికాసంలో ఈ వైవిధ్యాన్ని ఎప్పుడూ ఎవరో ఒకరు దానిని వైషమ్యాల సుడిలో పెడుతూనే ఉన్నారు. ఎందుకు మనిషి తరతరాలుగా ఎందుకు, ఇంత అద్భుతమైన ఒక కాన్సెప్ట్‌ను వైషమ్యంలో పెడుతున్నాడని ఆలోచిస్తే.. అసలు డైవర్సిటీ అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలి. వైవిధ్యత అంటే ఏంటి ఇవాళ నన్ను పిలిపించింది కూడా అందుకే అనుకుంటా.. ఎందుకంటే.. బహుశా భారతదేశం కన్నా వైవిధ్యం ఏముంది? దాన్ని నాకన్న అనుభవించినవాళ్లెవరన్నా ఉన్నారా అంటే నాకు కనపడలేదు. ఎక్కడో ఒక సముద్రతీర ప్రాంతం మంగళూరు నుంచి వచ్చిన నాన్న.., ఇంకెక్కడో ఎండిపోయిన గదగ్, బెట్టకేరి, బళ్లారి లాంటి ప్లేస్ నుంచి వచ్చిన అమ్మ బెంగళూరులో స్థిరపడితే, అక్కడ పుట్టిన నేను.. తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ, ఇలా ఎన్నో నదులు, ఎన్నో భాషలు, ఎంతో సాహిత్యం.. ఎందరో స్నేహితులు.. ఈ దేశానికి ఉన్న ఈ వైవిధ్యం.. దిస్ డైవర్సిటీ దీన్ని నాకన్న అనుభవించినవాడు ఇంకొకడు లేడేమో. ఈ వైవిధ్యత ఉంది కదా? ఇది, ఇక్కడున్న అందరికీతెలుసు. బట్ యంగ్‌స్టర్స్‌కి మనం ఇలాంటి ఒక విషయం గురించి ఎలా వివరించాలి అనే కోణంలో మాట్లాడుతున్నాను నేను. మనిషి జీవితాన్ని, మానవ వికాసాన్ని సుసంపన్నం చేసే ఇంధనమే వైవిధ్యత. డైవర్సిటీ ఈజ్ ఫ్యూయల్ విచ్ ఎన్‌రిచెస్.. హ్యూమన్ లైఫ్ అండ్ ఎవెల్యూషన్ ఆఫ్ మ్యాన్. సింపుల్‌గా మనం ప్రకృతి గురించి తెలుసుకుంటే తెలిసిపోద్ది వైవిధ్యత ఇంపార్టెన్స్ ఏందో.. ఒక అరణ్యం చూడండి. ఎందుకంటే మనం ఈ మధ్యలో ఆ సెన్సిటివిటీని మరిచిపోయాం. ఒక అరణ్యం చూస్తే ఒక మహా వృక్షం, తర్వాత ఒక చిన్న చెట్టు, ఇంకా చిన్న చెట్టు, పాకే చెట్టు, భూమి లోపల పెరిగే చెట్టు.. ఇన్నిరకాలు.. మనిషే లేడక్కడ. అయినా అంతా సుసంపన్నంగా ఉంటుంది. సూర్యుడి ప్రకాశాన్ని భరించగలిగే మహావృక్షం ఉంటే ఆ ప్రకాశాన్ని తక్కువ భరించేది దాని నీడలో ఉంటుంది. ఇంకా తక్కువ భరించేది దాని నీడలో ఉంటుంది. ఇవన్నీ కలిసే ఉంటాయి. ద హ్యూమన్స్.. జీవరాశులు.. దట్ ఈజ్ ద రిచ్‌నెస్ ఆఫ్ డైవర్సిటీ. సరే మనిషి ఎక్కడ అర్థం చేసుకోవడం లేదంటే.. మనిషికి ఇది ఎలా తోడునీడ అయ్యింది? ప్రకృతిని మనిషి సుసంపన్నం చేస్తున్నాడా? సింపుల్.. జస్ట్ గో బ్యాక్ టు హిస్టరీ అండ్ సీ..

మనకు సిల్క్ రూట్ ఉంది. ఆ రూట్‌పై వ్యాపారం చేసేవాళ్లం. యంగ్‌స్టర్స్ మన హిస్టరీ చదివితే.. ఒక పదిహైదు దేశాలు, ఖండాలతో వ్యాపారం. పర్వతశ్రేణులుండొచ్చు.. డెజర్ట్స్ ఉండొచ్చు.. సముద్రమార్గం కూడా ఉండొచ్చు.. ఆ జర్నీలో వేరే వేరే భాషలు.. వేరే వేరే మనుషులు.. వేరే వేరే వస్తువులు. ఈ జర్నీలో పొదిగిన ఈ వికాసం ఉంది కదా.. వుయ్ షేర్డ్ ద నాలెడ్జ్. వుయ్ షేర్డ్ ద ఫుడ్.. మన భాషను, సాహిత్యాన్ని, ధర్మాన్ని, వివేకాన్నీ పంచుకున్నాం. ఎందుకంటే మనిషికి బేసికల్లీ కొత్తదానికి అడాప్ట్ అయ్యే అద్భుతమైన శక్తి ఉంది. ఎదగడానికి అవకాశం ఉంది. వీళు ఒకే భాష- ఒకే దేశం-ఒకే ధర్మం అంటారు కదా? వీళ్లకెలా అర్థమవ్వాలి. వీళ్లు పూజలో వాడే పట్టుచీర చైనా నుంచి వచ్చింది. మనవాళ్లు చైనాకు ప్రయాణం చేయకపోతే ఇంకా ఆకులు కట్టుకొని తిరిగేవాళ్లు వీరు. షుడెంట్ వుయ్ అండర్‌స్టాండ్.. దటీజ్ సో మచ్ టు లర్న్. ఎన్నో ధర్మాలు వచ్చాయి. ఆ ధర్మంలో ఉన్న గొప్పతనం మనం నేర్చుకోగలిగాం. మన ధర్మంలో ఉన్న దౌర్జన్యాన్ని మనం మార్చుకోగలిగాం. బికాజ్ ఆఫ్ ద ఎక్స్‌పోజర్. ఒక దిగంతాన్నే చూసుకుంటూ బతుకలేం మనం. ఆ దిగంతాన్ని చేరుకున్నాక తర్వాత ఇంకో దిగంతం వస్తుంది. ఎన్ని దిగంతాలు చూస్తామో అంత సుసంపన్నమవుతాం కదా మనం. మనందరం కలిసి ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని బతుకాలి కదా? భోజనం చూడండి. బిర్యానీలో ఉన్న వైవిధ్యత ఎంత గొప్పది. ఎక్కడినుంచి వచ్చాయి మసాలాలు.. ఎక్కడినుంచి వచ్చింది ఉల్లిపాయ.. ఏ ప్రాంతం నుంచి తెచ్చాం రైస్. అవన్నీ కలిపి ఒక వంట చేస్తే ఆ ఘుమ ఘుమ ఊరిస్తుంది.. అక్కడ వైవిధ్యం కావాలి మనకు. భారతదేశంలో చేపల కూరనే చూడండి. అరేబీయన్ సీ, బే ఆఫ్ బెంగాల్, ఇండియన్ ఓషియన్.. మూడువైపులా సముద్రమున్న దేశం మనది. మనలోనే చేపలు ఎలా వం డుకుంటామని చూస్తే గుజరాత్ టేస్ట్ వేరు. గోవా టేస్ట్ వేరు. మహారాష్ట్ర టేస్ట్ వేరు, మంగళూరు టేస్ట్ వేరు.. కేరళ టేస్ట్ వేరు, తమిళనాడు టేస్ట్ వేరు, ఆంధ్రా టేస్ట్ వేరే. వెస్ట్ బెంగాల్ టేస్ట్ వేరే. వీటిని చూసి సంబురపడుతూ బతుకుతు న్నాం కదా? ఈ అద్భుతమైన, సంభ్రమ వికాసాన్ని, సుసంపన్నతను ఎందుకు కట్టి పడేస్తున్నారంటే..?ఈ దొంగలున్నారు కదా? వాళ్ల అజెండా ఉంది కదా? వాళ్లు దేన్ని వాడుకుంటున్నారంటే జెనోఫోబియా అనే ఒక వ్యాధి ఉంది. జెనోఫోబియా.. ఎక్స్‌తో స్టార్టవుతుంది, చదువండి యంగ్ స్టర్స్. మౌలికంగా మన ఊరికి కొత్తవాడు వస్తే.. చిన్న అనుమానం ఉంటుంది కదా.. ఒప్పుకోం. మనకన్న ఇంకో భాష మాట్లాడితే.. మన కన్న డిఫరెంట్‌గా ఏదన్న భోజనం చేస్తుంటే.. మనకన్న డిఫరెంట్‌గా స్కిన్ కలర్ ఉంటే.. అనుమానంగా చూస్తాం. సంశయిస్తాం. కొంచెం భయం ఉంటుం ది. ఇంకేదో దీన్ని వాడుకుంటారు వీళ్లు. ఓల్డ్ ట్రిక్ ఇది. బ్రిటీషోడు చేసిందదే కదా? డివైడ్ అండ్ రూల్. కలిసి ఉండకూడదు, చదువుండకూడదు. ఇన్‌స్టింక్ట్‌ను వాడుకుంటారు కదా? ఈ ఇన్‌స్టింక్ట్ వల్ల మనం బ్రెయిన్ వాష్ అవుతాం.

సామాన్యులు జ్ఞానం ఇవ్వకూడదు, ఇన్ఫర్మేషన్ ఇవ్వకూడదు. వాళ్ల మనో వికాసానికి కావాల్సిన ఏ పని కూడా చేయకూడదు. అలాగే పెట్టాలి వాళ్లని. ఇది తరతరాలుగా జరుగుతుంది. హిట్లర్ చేసిందదే. మన కులమే గొప్పది. మొదటి ప్రపంచ యుద్ధం అదే.. రెండవ ప్రపంచ యుద్ధం అదే. వీళ్లు మళ్లీ మళ్లీ అదే చేస్తారు. ఇవ్వాళ మన మహాప్రభు ఉన్నాడు కదా. ఆయన దాకా చెప్తున్నాన్నేను. వీళ్లు మళ్లీ మళ్లీ ఈ జెనోఫోబియాను వాడుతూనే ఉంటారు. ప్రొఫెసర్ గణేష్.. ఆయనతో మాట్లాడుతుంటే.. ప్రకాశ్ చూడు.. మొదటి ప్రపంచ యుద్ధం, రెండవ ప్రపంచ యుద్ధం ఆ తర్వాత మూడవ ప్రపంచ యుద్ధం లేదు. బట్ కోల్డ్ వార్ వచ్చింది.. అమెరికా-రష్యా. ప్రపంచం మొత్తం మీరు ఎవ్వరిసైడ్ ఉన్నారో చెప్పాలి. కోల్డ్ వార్ స్టార్ట్ అవుతుంది. అది బోర్ కొట్టిందా? కమ్యూనల్ వార్. క్రిస్టియన్, ముస్లిం, హిందూ, జైన్.. ఇలా ఇప్పుడు కొత్త వార్ స్టార్టయింది. ఇప్పుడు మనం మేల్కొకపోతే. ఇంకో పది సంవత్సరాలు మళ్లీ మనం ఇలాగే ఉండిపోతాం. ఇట్ ఈజ్ కాల్డ్ టారిఫ్ వార్. ఈ దొంగలే చేసేది. ఎలాగైనా ఏదో ఒక వార్ రావాలి. చిచ్చుపెట్టాలి. మనుషులు కలిసి ఉండకూడదు. విశ్వమానవుడు అవ్వకూడదు. అందుకే వీళ్లకు డెమోక్రసీ వద్దు. ప్రపంచాన్ని ఈ వైషమ్యాల సుడిలో దించుతారు. ప్రజాస్వామ్యం వద్దు వీళ్లకు. ఒక నెరేటివ్ బిల్డ్ చేస్తారు. వాళ్లేం చేస్తారంటే.. మీకు ఒక అజెండా ఇస్తరు. మీ ధర్మం డేంజర్‌లో ఉంది అని. మీ భాష డేంజర్‌లో ఉంది అని. మీ కులం డేంజర్‌లో ఉంది అని. మీకేం అర్థం కావట్లేదు. సో మాకు కాంట్రాక్టు ఇవ్వండి, మేం చూసుకుంటాం. ఎంత సింపుల్.. సింపుల్ టెక్నిక్. అంటే కాంట్రాక్టు. మీరేం ఆలోచించకూడదింక. ఒక వైల్డ్ లైఫ్ సైంటిస్ట్ చెప్పాడు. ఎక్కన్నుంచో ఒక డక్ ఓ ప్రాంతానికి వచ్చి ఇక్కడ రెగ్యులర్‌గా ఒక చిన్న చెట్టు మీద తన ఎగ్స్ పెడుతుంది. అందులోంచి ఒక పిల్ల వన్ మంత్ తర్వాత బయటికి వచ్చి కిందకి దూకితే నేరుగా నీళ్లలో పడుతుంది. కానీ ఇప్పుడు నీళ్లు లేవు. పాపం ఆ డక్‌కు ఈ గవర్నమెంట్ దగ్గర డబ్బు లేదనే విషయం తెలియదు. వైవిధ్యతను అర్థం చేసుకుంటే.. రైతు గురించి, మనం ఎన్నుకొనే నాయకుల గురించి.. వాళ్లెందుకు హామీలిచ్చారో దాకా, గవర్నమెంట్‌లో డబ్బు లేని పరిస్థితి ఎందుకు వచ్చిందో.. దాని గురించి, పక్షుల గురించి, రైతుల గురించి కూడా అర్థం చేసుకుంటాం, మనకి ఆ సెన్సిటివిటీ ఉంటే.

మొన్న మళ్లీ ఆ బండీపూర్‌లో ఓ ఐదు నిమిషాలు ఆగి, ఒక చెరువు పక్కన కూర్చున్నాం. అక్కడ ఒక కప్ప క్వాక్ క్వాక్ అనింది. అది ఎందుకు అరుస్తున్నది అని ఆయననడిగా.. ప్రకాశ్ నీకు వినిపిస్తుంది. ఇది వినపడనివారికి నేనెలా చెప్పాలి? అంటే అది ఈ టైంలో తన గర్ల్‌ఫ్రెండ్‌ను పిలుస్తుంది. మీరు ఆ మధ్యలో రోడ్డేసి వా.. వా.. అంటే రెండు కప్పలు మాట్లాడుకోవడానికి అడ్డుగా ఉన్నార్రా మీ మనుషులు. ప్రకృతి గురించి, ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవటం గురించి మనకు ఇలాంటి సున్నితత్వం లేకుంటే ఎలా?

# పుస్తకాలు చూసి సర్జరీలు చేయవద్దు

## పూర్తి అనుభవం వచ్చాకే చేయాలి

## లేకపోతే పేషంట్లకు ఇన్ఫెక్షన్లు, ఇతరత్రా సమస్యలు

## ఇతర ఆపరేషన్లకు సౌందర్య శస్త్రచికిత్సలకు తేడా ఉంది

## అందాన్ని మెరుగుపర్చాలేగానీ చెడగొట్టొద్దు

## ప్లాస్టిక్ సర్జన్లకు డాక్టర్ సంజయ్ పరాశర్ పిలుపు



పుస్తకాలు చూసి శస్త్రచికిత్సలు చేయవద్దని, పూర్తిస్థాయిలో అనుభవం వచ్చిన తర్వాతే చేయాలని ప్లాస్టిక్ సర్జన్లకు దుబాయికి చెందిన సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సంజయ్ పరాశర్ పిలుపునిచ్చారు. 'మిగిలిన విభాగాలలో చేసే చికిత్సలు వేరు. ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులు చేసే చికిత్సలు వేరు. కాస్త అందంగా కనపడాలని, ఉన్న లోపాన్ని సరిచేయించుకోవాలని వచ్చేవాళ్లకు మనం పూర్తి సంతృప్తి ఇవ్వగలగాలి. అంతేతప్ప ఉన్నదాన్ని మరింత చెడగొడితే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. చికిత్స తర్వాత ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అవి రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా లైపోసక్షన్, కాస్మొటిక్ శస్త్రచికిత్సలు, ముక్కు, గడ్డం, బుగ్గలు వంటివి సరిచేయించుకునే చికిత్సలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటివి చాలా సున్నితమైనవి. వీటి విషయంలో రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి' అని సూచించారు. హైటెక్ సిటీలోని టీ-హబ్ వేదికగా రెండురోజుల పాటు జరిగే 'సేఫ్ ప్లాస్ట్-2025 సదస్సు' శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ పరాశర్ ప్రసంగించారు. ప్లాస్టిక్, ఈస్థటిక్ సర్జరీలు చాలా సంక్లిష్టమైనవని, నూటికి నూరుశాతం కృషిచేసినా కూడా కొన్ని సందర్భాల్లో అనుకోని అవాంతరాలు ఎదురవుతాయన్నారు. సమగ్రమైన అనుభవం ఉంటేనే వాటిని అధిగమించగలమని, కేవలం పుస్తకజ్ఞానంతో సాధ్యం కాదని హితవు పలికారు. డాక్టర్ గురుకర్ణ వేముల మాట్లాడుతూ.. ఈ చికిత్సలు చేయించుకోవడానికి ముందు సరైన వైద్యులు, ఆస్పత్రుల గురించి పేషంట్లు సమాచారం సేకరించి ఆ తర్వాతే నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లాంటివాటిలో నమోదయ్యారా అన్నది సరిచూసుకోవాలని సూచించారు. తగిన శిక్షణ లేని వాళ్లు చికిత్సలు చేయడం వల్ల పలురకాల సమస్యలు వస్తున్నాయన్నారు. సౌందర్య శస్త్రచికిత్సల గురించి మనదేశంలో వైద్యులకు ఇంకా శిక్షణ మెరుగుపడాలని, శిక్షణ కార్యక్రమాలు పెంచాలని సూచించారు. ప్లాస్టిక్ సర్జరీ చేసేటప్పుడు అనుక్షణం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# టారిఫ్‌ల టెన్షన్ వేళ.. వచ్చేనెల ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ..!



అగ్రరాజ్యం అమెరికా అధిక టారిఫ్‌ల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెల యూఎస్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అంతేకాదు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలువురు విదేశీ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ రిలీజ్ చేసింది. ఆ లిస్ట్‌లో భారత ప్రధాని మోదీ పేరు ఉంది. దీంతో ఆయన యూఎస్ పర్యటనకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటుందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు.

# టీ, కాఫీలు తాగేటప్పుడు వీటిని తింటున్నారా..? అయితే జాగ్రత్త..!



చాలా మంది టీ లేదా కాఫీ తాగేటప్పుడు లేదా తాగడానికి ముందు పలు రకాల స్నాక్స్ తింటుంటారు. వాటిల్లో రస్క్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో ఇది చాలా పాపులర్ అయింది. ఇంట్లో లేదా బయట ఎక్కడ టీ, కాఫీ తాగినా స్నాక్స్ లాగా రస్క్‌లను తింటున్నారు. అయితే వాస్తవంగా చెప్పాలంటే ఇవి ఆరోగ్యానికి అసలు ఏమాత్రం మంచివి కావని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రస్క్‌లను తినడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుందని అంటున్నారు. వీటిని మైదా పిండి, చక్కెర, నూనె, ఈస్ట్, కోడిగుడ్లు, పాల పొడి వంటివి ఉపయోగించి తయారు చేస్తారు. అయితే రస్క్‌లు వాటిని తయారు చేసే విధానం వల్ల వాటిలో వాడే పదార్థాల్లో ఉండే పోషకాలను పూర్తిగా కోల్పోతాయి. ఈ క్రమంలో అలాంటి రస్క్‌లను తింటే తీవ్రమైన నష్టాలు ఉంటాయి.

**బరువు పెరుగుతారు..**

రస్క్‌లలో మైదా అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. మైదాలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్ అసలు ఏమాత్రం ఉండవు. అందువల్ల మైదాతో తయారు చేసే రస్క్‌లను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది అసలు ఏమాత్రం మంచిది కాదు. డయాబెటిస్ లేని వారికి కూడా రస్క్‌లను తరచూ తింటే డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కనుక వీటిని తినడం మానుకోవాలి. రస్క్‌లలో అధిక మొత్తంలో చక్కెర, హైడ్రోజినేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో బీపీ అధికమవుతుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. రస్క్‌లలో ఫైబర్ అసలే ఉండదు. ఇది జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం వంటి సమస్యలను కలగజేస్తుంది. రస్క్‌లలో ప్రోటీన్లు కూడా ఉండవు కనుక వీటిని తింటే రోజు మొత్తంలో ఇతర సమయాల్లో ఆకలి ఎక్కువ అవుతుంది. దీంతో ఆహారం అధికంగా తింటారు. ఇది బరువు పెంచేలా చేస్తుంది. కనుక రస్క్‌లకు దూరంగా ఉంటే మంచిది.


**షుగర్ వస్తుంది..**

రస్క్‌లను తరచూ తినే వారికి షుగర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తింటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఆ లెవల్స్‌ను తగ్గించేందుకు క్లోమగ్రంథి అధికంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూ ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. దీర్ఘకాలంలో ఇలాగే జరిగితే క్లోమ గ్రంథి ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దీంతో షుగర్ లెవల్స్ అధికంగా పెరిగిపోయి డయాబెటిస్ వస్తుంది. అలాగే రక్తంలో ఇన్సులిన్ లెవల్స్ మరీ అధికంగా ఉంటే ఆహారం కొవ్వుగా మారుతుంది. దీన్ని శరీరం నిల్వ చేసుకుంటుంది. దీని వల్ల దీర్ఘకాలంలో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తి సరిగ్గానే ఉన్నా కొవ్వు కారణంగా శరీరం దాన్ని సరిగ్గా వినియోగించుకోలేదు. దీంతో షుగర్ లెవల్స్ అంతకంతకూ పెరిగిపోతాయి. చివరకు డయాబెటిస్‌కు దారి తీస్తుంది. రస్క్‌లను తినడం వల్ల ఈ ప్రమాదం పెరుగుతుంది కనుక వీటిని తినడం మానేస్తే మంచిది.

**జీర్ణ సమస్యలు వస్తాయి..**

రస్క్‌లలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. పిండి పదార్థాలు, చక్కెర. కొవ్వులు అధికంగా ఉంటాయి. కనుక తరచూ వీటిని తింటే శరీరంలో చేరే క్యాలరీలు పెరిగిపోతాయి. కొవ్వు అధికంగా పేరుకుపోతుంది. దీని వల్ల బరువు పెరుగుతారు. రస్క్‌లలో ఫైబర్ ఉండని కారణంగా అవి సులభంగా జీర్ణం కావు. దీని వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కొందరికి పొట్టలో తరచూ విపరీతమైన అసౌకర్యం ఏర్పడుతుంది. రస్క్‌లను తింటే దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం సైతం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రస్క్‌లను తినడం వల్ల పోషకాహార లోపం సంభవించే అవకాశాలు కూడా ఉంటాయని చెబుతున్నారు. కనుక వీటిని తినడం పూర్తిగా మానేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి.

## వారందరికీ లేని ఇబ్బంది జగన్‌కు
# ఎందుకు భాజపా అధికార ప్రతినిధి



తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం అత్యంత దురదృష్టకరమైన విషయమని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు."వైకాపా పాలనలో జగన్ ఇతర మతస్థులను తితిదే ఛైర్మన్లుగా నియమించారు. హిందువులు పవిత్రంగా భావించే ప్రసాదంలో కల్తీ చేయటం దారుణం. కల్తీ జరిగిన విషయం ల్యాబ్ రిపోర్టులు తేటతెల్లం చేస్తున్నాయి. జగన్ పాలనలో తిరుమలకు వచ్చే భక్తులను దోపిడీ చేశారు. 18 సార్లు కల్తీ నెయ్యి వెనక్కి పంపామని చెప్పిన జగన్.. ఆ కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు..?కూటమి ప్రభుత్వం ఈ విషయం బయట పెట్టాక.. ధర్మారెడ్డి ఎందుకు బయటకు రాలేదు?అప్పుడు ఈవోగా ఉండి టెండర్లు ఖరారు చేసిన ఆయన ఇప్పుడు వాస్తవాలు ఎందుకు చెప్పటం లేదు? తిరుమల దర్శనానికి డిక్లరేషన్‌పై సంతకం చేయకుండా జగన్ ఎందుకు పారిపోయారు..? మీరు విదేశాలకు వెళ్లాలంటే వీసా అడుగుతారు కదా""జగన్ తిరుమలకు వెళ్లి మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూశారు. దళితులను రెచ్చగొట్టి గొడవలు పెట్టాలని కుట్ర పన్నారు. గతంలో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం, సోనియా గాంధీ కూడా డిక్లరేషన్ ఇచ్చారు. పఠాన్ సినిమా విజయం సాధించిన తర్వాత షారూఖ్ ఖాన్ కూడా డిక్లరేషన్ ఇచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. వారందరికీ లేని ఇబ్బంది జగన్‌కు ఎందుకు..?" అని ప్రశ్నించారు.దళిత సమస్యగా చూపడం సబబు కాదు: డొక్కా మాణిక్య వరప్రసాద్ గుంటూరు: కలియుగ దైవం తిరుమలలో నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. తితిదే ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిందని ఆరోపణల నేపథ్యంలో వివాదం తలెత్తిందని.. దేశవాళీ ఆవు నెయ్యి వాడాలని డిమాండ్ చేశారు. జగన్ వ్యక్తిగత సమస్యను దళిత సమస్యగా చూపడం సబబు కాదని మండిపడ్డారు. "సమాజానికి దళితులను దూరం చేసిన వ్యక్తి జగన్. అధికారం కోల్పోవడంతో ఇప్పుడు దళితులు మీకు గుర్తొచ్చారా..? వాళ్లు స్వేచ్ఛగా దేవాలయాల్లో దర్శనం చేసుకుంటున్నారు" అని డొక్కా అన్నారు.

## వేగంగా పెరుగుతున్న వైద్య ఖర్చులు ఆసక్తికర నివేదిక



దేశంలో వైద్య ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా వీటి వ్యయం వార్షికంగా 14శాతం మేర పెరుగుతోంది.ఇది కుటుంబాలపై ఆర్థిక భారం కానుంది. ఈవిషయాన్ని %ూజఖూ% ఇండియా హెల్త్ ఇన్సూరెన్స్ ఇండెక్స్ 2024 నివేదికలో వెల్లడించింది. దీంతోపాటు పలు ఆసక్తికర విషయాలను ఈ నివేదిక విడుదల చేసింది.విడుదల చేసిన నివేదిక ప్రకారం.. చాలామంది ఆసుపత్రి ఖర్చుల్లో 23శాతం మొత్తాన్ని రుణాల ద్వారా తీరుస్తున్నారట. దీంతో ఈ కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం పడుతోంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చుల్లో 62 శాతాన్ని జేబుల నుంచి స్వయంగా వెచ్చిస్తున్నారని తెలుస్తోంది. అనుకోకుండా వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయపడేందుకు మెరుగైన ఆరోగ్య కవరేజీ ముఖ్యమని ఈ నివేదిక అభిప్రాయపడింది.

### బ్లాక్ టికెట్ల వ్యవహారం.. బుక్ మై షో సీఈవోకు సమన్లు

దిల్లీ ఎన్‌సీఆర్‌లోనే కిడ్నీకి సంబంధించి ఎక్కువగా క్లెయిమ్‌లు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. ఆ తర్వాత కొచ్చి, సికింద్రాబాద్, బెంగళూరు, జైపుర్.. నగరాల్లో కిడ్నీ సంబంధిత క్లెయిమ్‌ల సంఖ్య సగటు కంటే అధికంగా ఉందని వెల్లడించింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్నవారి సగటు వయసు 47 కాగా.. ఈ సమస్య కారణంగా అందించిన చికిత్సతో నమోదైన బిల్లు మొత్తం ఒక్కరికి గరిష్ఠంగా రూ.24,73,894గా ఉందని తెలిపింది.కలకత్తా, ముంబయి నగరాల్లో మరీ ముఖ్యంగా 31-35 మధ్య వయసున్నవారు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. క్యాన్సర్ రేటు రానున్న ఏళ్లలో పెరిగే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. 2020 నుంచి 2025 నాటికి క్యాన్సర్ కేసులు 13శాతం పెరగొచ్చని అంచనా వేసింది. ఇదిలాఉండగా.. తాజాగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 70ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కింద బీమా కవరేజ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆర్థికస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందొచ్చు.

## బీరుట్‌ను విడిచి వెళ్లిపోండి హెచ్చరించిన ఇజ్రాయెల్



హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ దాడి కొనసాగుతుంది. ఈ తరుణంలో బీరుట్‌లోని దాహియాతో పాటు పొరుగుప్రాంత ప్రజలు తమ ఇళ్లను వదిలి పెట్టి వెళ్లాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరికలు జారీ చేసింది.ఈమేరకు ఎక్స్ (ట్విట్టర్)లో ఓ వీడియోని పోస్ట్ చేసింది. 'మా యుద్ధం హెజ్‌బొల్లాతో కానీ.. లెబనాన్ ప్రజలతో కాదు.. ఇజ్రాయెల్ పౌరులే లక్ష్యంగా హెజ్‌బొల్లా దాదాపు 1,50,000 రాకెట్లను లెబనాన్‌లో దాచింది.. వాటిల్లో కొన్ని వ్యూహాత్మకంగా పౌరులు నివసించే ఏరియాల్లో ఉంచింది.. కాబట్టి తాము ఆ ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. కావునా, ప్రజలు వెంటనే ఆ ప్రాంతాలను వదిలివెళ్లండి అని ఐడీఎఫ్ వెల్లడించింది.అస్సాంలో బంగ్లాదేశీయులపై చర్యలు.. బహిష్కరించిన వారి లెక్కలు చెప్పిన సీఎం కాగా, ఉత్తర ఇజ్రాయెల్‌లోని పౌరులను హెజ్‌బొల్లా టార్గెట్ గా చేసుకున్నట్లు ఐడీఎఫ్ అధికారి తెలిపారు. లెబనాన్ నుంచి ప్రయోగించిన రాకెట్‌తో ఆ ఏరియా మొత్తం దెబ్బతిన్నట్లు పేర్కొన్నాడు. తమ పౌరులను లక్ష్యంగా చేసుకున్న హెజ్‌బొల్లా నుంచి తమ దేశ ప్రజలను రక్షించుకుంటామన్నారు. ఇదిలాఉండగా.. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ దాడిలో 300 మంది మరణించినట్లు అక్కడి మీడియా ఓ కథనం ప్రసారం చేసింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా కూడా చనిపోయినట్లు సమాచారం. అయితే, ఈ విషయాన్ని హెజ్‌బొల్లా వర్గాలు ఇప్పటి వరకు ధ్రువీకరించలేదు.

# తెలంగాణకు జేపీ నడ్డా రాక అధ్యక్షుడిపై క్లారిటీ రానుందా



బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇవాళ తెలంగాణకు రానున్నారు. సాయంత్రం ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు వెళ్లి కాసేపు విశ్రాంతి తీసుకోనున్నారు.అనంతరం సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్కడి నుండి హరిత ప్లాజాకు వెళ్తారు. అక్కడ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాష్ట్ర పదాధికారులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నారు. ఖైరతాబాద్‌లో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌లో పలువురికి స్వయంగా సభ్యత్వాన్ని ఇవ్వనున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అనంతరం రాత్రికి ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.

# టీటీడీ ఛైర్మన్ గా ఆయనే సూటబుల్ అంటూ



ఒక వైపు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం మీద వివాదం కొనసాగుతోంది. అది రాజకీయ మలుపు తీసుకుని మంట పెడుతోంది. అదే సమయంలో టీటీడీ వంటి పవిత్రమిన ప్రపంచంలోనే అతి పెద్ద హిందూ టెంపుల్ కి ఛైర్మన్ గా ఎవరు ఉండాలి అన్న దాని మీద చర్చ సాగుతోంది.టీటీడీని రాజకీయ పెత్తనం నుంచి వేరు చేయాలని కూడా హిందూ ధార్మిక సంస్థలు ఒక వైపు డిమాండ్ చేస్తున్నాయి.అయితే అలా జరిగేందుకు ప్రస్తుతానికి ఏ రకమైన అవకాశాలు లేవు. ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం టీటీడీకి కొత్త బోర్డుని ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికే ఇరవై దాకా నామినేటెడ్ పోస్టులను ప్రకటించిన టీడీపీ కూటమి లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో టీడీపీ బోర్డు ఛైర్మన్ పదవిని మాత్రం అలా పెండింగులో పెట్టింది. దాంతో పాటు పాలకవర్గం విషయంలోనూ ఆలోచన చేస్తోంది.వైసీపీ హయాంలో జెంబోజెట్ పాలక వర్గం ఉంది. అది కాస్తా అర్ధ సెంచరీని మించి పోయింది అని అంటున్నారు. దానిని సైజ్ తగ్గించడమే కాకుండా అందరి అభిప్రాయాలను తీసుకుని ఇతర రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యమంత్రులు అలాగే కేంద్ర పెద్దల నుంచి కూడా వచ్చే సిఫార్సుల ను పరిగణనలోకి తీసుకుని పాలక మండలిని నియమించడానికి టీడీపీ కూటమి చూస్తోంది అని అంటున్నారు.ఇపుడున్న పరిస్థితులలో కొంత ఆగినా పెద్దగా ఆలస్యం చేయకుండానే టీటీడీ పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చూస్తోంది అని అంటున్నారు. ఎందుకంటే అధికారుల వ్యవస్థతో పాటు సరైన పాలక వర్గం ఉంటే మరింత సమర్ధంగా టీటీడీ పాలన సాగడానికి వీలు ఉంటుందని అంటున్నారు.దీంతో అనేక పేర్లు తెర మీదకు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాతో పాటు కొన్ని మీడియా వర్గాలలో కూడా ఒక పేరు చక్కర్లు కొడుతోంది. ఇది పుకార్లుగానే ప్రచారంలో ఉంది. టీటీడీ కొత్త ఛైర్మన్ గా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను ఈ కీలకమైన ప్రతిష్టాత్మకమైన పదవిలోకి తెస్తే ఎలా ఉంటుంది అన్న చర్చ సాగుతోంది.జస్టిస్ ఎన్వీ రమణ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పరమ భక్తుడు. అంతే కాదు ఆయన దేశంలోనే అత్యున్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయ మూర్తిగా విశేష సేవలు అందించారు. అందువల్ల ఆయనకు ఆ కీలకమైన పదవిని అప్పగిస్తే అందరి సర్వామోదం ఉంటుందని కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు.చీఫ్ జస్టిస్ గా ఉన్నపుడు అనేకసార్లు ఎన్వీ రమణ శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆయన వంటి వారు ఉంటే తిరుమల తిరుపతి పాలన మరో మెట్టు పైన ఉంటుందని కూడా అంటున్నారు. మరి ఇది సోషల్ మీడియా ద్వారా సూచనల మేరకు వచ్చిందా లేక కూటమి ప్రభుత్వం ఆ విధంగా ఆలోచిస్తోందా అన్నది అయితే తెలియడం లేదు.అయితే తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవిని మాత్రం రాజకీయ ప్రమేయం లేని వారికి సమాజంలో ఉన్నత స్థాయి గౌరవాలు కలిగిన వారికే ఇస్తారు అన్నది ప్రచారంగా ఉంది. ఇక చూస్తే ఇప్పటిదాకా అనేక మంది పేర్లు టీటీడీ ఛైర్మన్ పదవికి వినిపించాయి. అందులో రాజకీయ నేతల పేర్లతో పాటు ఒక మీడియా అధిపతి పేరు కూడా ప్రచారం లోకి వచ్చింది.ఒక దశలో సదరు మీడియా అధిపతికి టీటీడీ ఛైర్మన్ పోస్టు ఖరారు అయింది అని కూడా చెప్పుకున్నారు. ఇక ప్రకటన వెలువడడమే ఖాయమని అంతా అనుకున్నారు. కానీ ఇంతలోనే చాలా పరిణామాలు జరిగిపోయాయి. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం మాత్రం టీటీడీ కి పాలక వర్గాన్ని నియమించి ఆ బాధ్యతలు అన్నీ వారికి వదిలేసి తమ దైనందిన పాలనలో నిమగ్నం కావాలని చూస్తోది అని అంటున్నారు. ఈ పరిణామాలతో జస్టిస్ ఎన్వీ రమణ పేరుని ఖరారు చేస్తారా అన్నది అయితే అంతటా ఉత్కంఠను రేపుతోంది.

# ఫ్రీ జోన్ తీర్పు.. 'జైల్ భరో'కు పిలుపు




1. 14 (ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు

2. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారికంగా రద్దు చేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?14(ఎఫ్)ను రద్దు చేయాలని ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేయడంతో నాటి ముఖ్యమంత్రి రోశయ్య 2009, అక్టోబర్ 19న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

14(ఎఫ్)ను రద్దు చేయాలని కోరుతూ 2009, అక్టోబర్ 21న సిద్దిపేటలో ఉద్యోగ గర్జన నిర్వహించారు.

ఉద్యమ తీవ్రతను గ్రహించిన రోశయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ 14(ఎఫ్)తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది.

దీని తర్వాత కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో 14 (ఎఫ్) అధికారికంగా రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం 2011, ఆగస్టు 12న ప్రకటించింది.

1. హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు

2. ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?హైదరాబాద్ ఫ్రీజోన్ తీర్పునకు వ్యతిరేకంగా ఇందిరాపార్క్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేసీఆర్ హాజరయ్యారు. తర్వాత కేసీఆర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రత్యేక రాష్ట్రంపై నిర్ణయం తీసుకోకపోతే నవంబర్ 29 నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు కేసీఆర్ మరోసారి ప్రకటించారు

39. కింది వాక్యాలను పరిశీలించండి.

1. 1997, జనవరి 19న హైదరాబాద్‌లోని వివేకవర్ధిని కాలేజీ దగ్గర ఉన్న అశోక్ టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సదస్సు జరిగింది

2. ఈ సదస్సులో గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా %-% ఆకలి కేకల గానమా' గీతాన్ని పాడాడు

3. 1999, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1 సరైనది బి) 2 సరైనది

సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

వివరణ : 1997, జనవరి 19న హైదరాబాద్ పుత్లీబౌలిలోని వివేకవర్ధిని కాలేజీ వద్ద ఉన్న అశోక టాకీస్‌లో తెలంగాణ సంస్కృతి వివక్షపై ఒక సభ జరిగింది. ఈ సభ నిర్వాహకుడు %-% పాశం యాదగిరి.పోలీసులు హత్య చేసిన గులాం రసూల్ స్మారకార్థం ప్రతి సంవత్సరం సభ నిర్వహించాలనే ఉద్దేశంతో ఇక్కడ తెలంగాణ జర్నలిస్టులు ఫోరం ఫర్ ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అనే సంస్థను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సంస్థ ఆధ్వర్యంలోనే ఈ సదస్సు జరిగింది. ఈ సదస్సు కరపత్రం మొదటి వాక్యమే 'సొంత గడ్డపై పరాయి బిడ్డలుగా బతుకుతున్న సోదరుల ఆత్మగౌరవ ఉద్యమం' అని పేర్కొన్నారు.ఈ సదస్సులోనే గాదె ఇన్నయ్య 'దగాపడ్డ తెలంగాణ' పుస్తక తొలి సంచిక ఆవిష్కరణ జరిగింది. ఈ సదస్సులోనే గద్దర్ తొలిసారి 'అమ్మా తెలంగాణమా.. ఆకలి కేకల గానమా' గీతాన్ని ఆలపించారు. 1997, మార్చి 8న భువనగిరిలో తెలంగాణ సదస్సు జరపాలని ఈ సదస్సులోనే నిర్ణయం తీసుకున్నారు.

40. నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ అనే పాటను ఎవరు పాడారు? ఈ సభలో గద్దర్ మొదటిసారి నా తల్లి తెలంగాణ.. తిరగబడ్డ వీణ పాటను పాడారు

41. నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల %-% నా తెలంగాణ నా తెలంగాణ పాటను ఏ సభలో పాడారు?

ఎ) సిద్దిపేట బి) సంగారెడ్డి

సి) కామారెడ్డి డి) భువనగిరి

వివరణ : 1997 ఆగస్టులో రచయితలు, ఉద్యోగులు కలిసి తెలంగాణపై సిద్దిపేట పట్టణంలో సదస్సు నిర్వహించారు.

ఈ సభ సమావేశంలోనే నందిని సిధారెడ్డి నాగేటి సాళ్లల.. నా తెలంగాణ నా తెలంగాణ పాట పాడారు.

42. సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి.

1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటిదాకా ప్రభుత్వం తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి

3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణమే రద్దు చేయాలి

4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములపై వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?

ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి

సి) 3 సరైనది డి) 1, 3, 4 సరైనవి

వివరణ : సూర్యాపేట డిక్లరేషన్‌లోని అంశాలు

1. హైదరాబాద్ సహా 10 జిల్లాలతో కూడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలి

2. 1956, నవంబర్ 1 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ఏయే రంగానికి ఎంతెంత నిధులు కేటాయించిందో శ్వేతపత్రంలో ప్రకటించాలి

3. ఆంధ్రాలో తలపెట్టిన పోలవరం, పులిచింతల ప్రాజెక్టులను తక్షణం రద్దు చేయాలి. తెలంగాణ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సాగుకు ఉద్దేశించిన అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు తక్షణం నిధులు కేటాయించాలి

4. రైతాంగం, గిరిజనులు పోడు చేసుకుంటున్న పట్టాల్లేని అన్ని రకాల భూములకు వెంటనే బేషరతుగా పట్టాలివ్వాలి. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూల్స్‌ను అనుసరించి ఏజెన్సీ ప్రాంతాలను గిరిజన స్వయం ప్రాంతాలుగా ప్రకటిస్తూ చట్టం చేయాలి. 1/70 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు జరిపి గిరిజనేతరుల స్వాధీనంలోని గిరిజన భూములన్నీ వెంటనే గిరిజనులకు ఇప్పించాలి

5. తెలంగాణ గ్రామాల్లో జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను, రాజ్యహింసను తక్షణమే నిలిపివేయాలి. అన్ని రకాల పోలీసు బలగాలను తెలంగాణ గ్రామాల నుంచి తక్షణం వెనక్కి పంపించాలి.

6. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలపై నక్సలైట్లు అనే నెపంతో అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

7. ప్రభుత్వ రంగంలోని మూసివేయాలనుకున్న పరిశ్రమలకు, నష్టాలతో నడుస్తున్న పరిశ్రమలకు అదనపు నిధులు కేటాయించి కార్మికులకు యాజమాన్యంలో, నిర్వహణలో భాగస్వామ్యం కల్పించాలి.

8. తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో 100 శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించాలి.

9. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును తెలంగాణ ప్రజల అవసరాలకే వినియోగించాలి

10. తెలంగాణలోని అన్ని రకాల పరిశ్రమల్లో, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల్లో స్థానికులనే నియమించాలి

11. తెలంగాణలో స్వయం ఉపాధి అవకాశాలను చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమల ఏర్పాటు కోసం తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాలకు దామాషా పద్ధతిపై లైసెన్స్, రుణాలను ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుంచి నేరుగా మంజూరు చేయాలి

12. మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల భాషా, సాంస్కృతిక, ఆర్థిక వికాసానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి

13. భాషాభివృద్ధిలో భాగంగా తెలంగాణలోని విద్యాసంస్థల్లో అధికార యంత్రాంగం పరిపాలనా రంగంలో, న్యాయవ్యవస్థలో, మీడియాలో తెలంగాణ ప్రజల భాషను ప్రవేశపెట్టాలి. తెలంగాణ ప్రాంతంవారే సభ్యులుగా ఉండే తెలంగాణ భాషాభివృద్ధి బోర్డును నెలకొల్పాలి.

14. తెలంగాణ ప్రాంతంలోని గిరిజన భాషలను క్రమపద్ధతిలో అభివృద్ధి చేయడానికి, లిపి లేని భాషలకు ప్రత్యేకమైన లిపిని తయారు


చేయడానికి గిరిజన కళలను, సంస్కృతిని చరిత్రను ప్రాంతాల వారీగా సమగ్రంగా అధ్యయనం చేసి అభివృద్ధి చేయడానికి ఒక ప్రత్యేక బోర్డును నియమించాలి

15. తెలంగాణలోని విద్యాసంస్థల్లో బోధిస్తున్న పాఠ్యాంశాల్లో వివిధ సామాజిక వృత్తులకు సంబంధించి నైపుణ్యం, శ్రమపై గౌరవభావం కలిగించే అంశాలను సాంఘికంగా అణిచివేయబడుతున్న పీడిత కులాల చారిత్రక నేపథ్యం, సంస్కృతి, జీవన విధానాన్ని శాస్త్రీయ దృష్టితో, ప్రజాస్వామిక దృక్పథంతో వివరించే అంశాలను చేర్చాలి.

16. తెలంగాణ ప్రాంత ప్రజల సామాజిక వెనుకబాటుతనాన్ని రూపుమాపి అన్ని రంగాల్లో వారిని అభివృద్ధి చేసే విధంగా సామాజిక న్యాయసూత్రాలకు అనుగుణంగా ఆర్థిక


విధానాన్ని రూపొందించి అమలు చేయాలి.

# ఒక పేగు మరో పేగులోకి చొరబడితే..




మా అబ్బాయి వయసు తొమ్మిది నెలలు. అప్పుడప్పుడు.. ఒక్కసారిగా ఏడ్వడం మొదలుపెడతాడు. అప్పుడు బాగా ఇబ్బందిపడతాడు. ఓసారి హాస్పిటల్‌కి తీసుకుపోయాం. గ్యాస్ట్రిక్ సమస్య ఉందేమోనని మందులు ఇచ్చారు. కొంత ఉపశమనం ఉంది. కానీ, మళ్లీ మళ్లీ అలానే అవుతున్నది. కొన్నాళ్ల తర్వాత మలంలో రక్తం పడటం గమనించాం. కంగారుపడి హాస్పిటల్‌కి వెళ్లాం. స్కాన్ చేసి పేగులు మడతపడ్డాయని చెప్పారు. మా అబ్బాయికి ఇన్‌టు ససెప్షన్ సమస్య ఉందని చెప్పారు. వెంటనే ఆపరేషన్ థియేటర్‌కి తీసుకుపోయారు. కొంత ప్రొసీజర్ చేసి తగ్గించారు. ఇలా ఎందుకు జరిగింది. మళ్లీ ఈ సమస్య రావచ్చా?ఆరు నెలల నుంచి ఏడాదిలోపు పిల్లల్లో పేగు ఒక భాగం ఇంకొక భాగంలోకి వెళ్తుంది. దానిని ఇన్‌టు ససెప్షన్ అంటారు. ఒక పేగు మరో పేగులోకి పోతే ఆ చొచ్చుకుపోయిన భాగంలో రక్త సరఫరా నిలిచిపోతుంది. అందుకే రక్తం కలిసిన మలం పడుతున్నది. ఇలా పడటాన్ని వైద్య పరిభాషలో రెడ్ కరెంట్ జెల్లీ స్టూల్ అంటారు. కొన్నిసార్లు ఈ సమస్య దానంతట అదే తగ్గిపోవచ్చు. అలా తగ్గకపోతే ఆపరేషన్ థియేటర్‌లో హైడ్రోస్టాటిక్ ప్రెజర్ చేస్తారు. ఈ పద్ధతిలో పేగుల్లోకి ద్రవాలను పంపి, పీడనం పెంచడం ద్వారా చొచ్చుకుపోయిన పేగులను సరిచేస్తారు. ఇలాచేసిన తర్వాత ఆ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం తక్కువ. కానీ, అసలే రాదని చెప్పలేం.చిన్న పేగులు అన్నీ కూడా ట్యూబుల్లా ఉంటాయి. ఒక భాగం ఇంకో భాగంలోకి పోయినప్పుడు పేగులు టెలిస్కోప్‌లోని పైపుల్లా ఉంటాయి. ఇలా అయినప్పుడు పేగుల్లో పైనుంచి కిందికి పోవాల్సిన ఆహార పదార్థాలు చలనం లేకుండా నిలిచిపోతాయి. ఆ సందర్భంలో వాంతి అవుతుంది. టెలిస్కోపింగ్ వల్ల రక్త సరఫరా తగ్గిపోతుంది. దీనివల్ల ఇన్‌టు ససెప్షన్ జరుగుతుంది. ఇలా ఎందుకు జరుగుతుందో కొన్నిసార్లు కారణం తెలియదు. కానీ కొన్నిసార్లు లక్షణాల ఆధారంగా సమస్యను ముందే తెలుసుకోవచ్చు. కడుపు ఉబ్బరం, మళ్లీ మళ్లీ ఏడ్వడం, వాంతులు, మలంలో రక్తం, నీరసం%ొ% ఈ లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. కొందరు వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల ఈ సమస్య బారినపడతారు. ఇలాంటప్పుడు పేగుల్లో ఉండే గ్రంథుల్లో వాపు సంభవిస్తుంది. దీనివల్ల ఒక పేగులోకి మరో పేగు చొచ్చుకుపోయే ప్రమాదం ఉంది.

# ‘కింగ్డమ్’ మూవీ రివ్యూ







**నటీనటులు: విజయ్ దేవరకొండ- భాగ్యశ్రీ బోర్సే- సత్యదేవ్- వెంకిటేష్- బాబు రాజ్- అయ్యప్ప పి.శర్మ- రోహిణి- రాజ్ కుమార్ శర్మ తదితరులు**

**సంగీతం: అనిరుధ్**

**ఛాయాగ్రహణం: జోమోన్ జాన్- గిరీష్ గంగాధరన్**

**నిర్మాతలు: నాగవంశీ సాయి సౌజన్య**

**రచన దర్శకత్వం: గౌతమ్ తిన్ననూరి**

కెరీర్ ఆరంభంలో తక్కువ టైంలో పెద్ద పెద్ద హిట్లు కొట్టి.. ఆ తర్వాత గాడి తప్పిన హీరో విజయ్ దేవరకొండ. ఇప్పుడతను ‘జెర్సీ’ఫేమ్ గౌతమ్ తిన్ననూరితో చేసిన కింగ్డమ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి ఈ సినిమా అంచనాలను అందకుండా? విజయ్ సక్సెస్ అందుకున్నాడా? తెలుసుకుందాం పదండి.

## కథ:

1991 ప్రాంతంలో సూరి (విజయ్ దేవరకొండ) హైదరాబాద్ లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తుంటాడు. చిన్నతనంలోనే తండ్రిని చంపి పారిపోయిన తన అన్న శివ (సత్యదేవ్) కోసం అతను ఎదురు చూస్తుంటాడు. అలాంటి సమయంలో శివ శ్రీలంకలోని జాఫ్నాలో ఒక స్మగ్లింగ్ గ్యాంగ్ కి లీడర్ గా ఉన్నట్లు సూరికి తెలుస్తుంది. ఒక పోలీస్ అధికారి శివ గురించి ఈ విషయం చెప్పి అతడిని తిరిగి తీసుకురావడం కోసం జాఫ్నాకు సూరిని గూఢచారిగా పంపిస్తాడు. మరి జాఫ్నాకు వెళ్లిన సూరి.. శివను కనుక్కున్నాడా? తన అన్నను తిరిగి తెచ్చుకున్నాడా? అక్కడ అతడికి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? వాటిని అతనెలా ఛేదించాడు? ఈ ప్రశ్నలన్నిటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

## కథనం- విశ్లేషణ:

విజయ్ దేవరకొండ చివరగా ఎప్పుడు నిఖార్సయిన హిట్టు కొట్టాడో తన అభిమానులు కూడా మరిచిపోయిన పరిస్థితి. అయినా తన కొత్త చిత్రం ‘కింగ్డమ్’పై ప్రేక్షకుల్లో అమితాసక్తి కనిపించిందంటే అందుకు ప్రధాన కారణం.. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. మళ్ళీ రావా.. జెర్సీ చిత్రాలతో తన స్థాయి వేరని చాటుకున్న ఈ యువ దర్శకుడు ‘కింగ్డమ్’ప్రోమోలతో ప్రేక్షకులను ఆశల పల్లకిలో ఊరేగించాడు. గౌతమ్ అంటే భిన్నంగా ఏదో చేస్తాడని.. కొత్త అనుభూతి పంచుతాడనే భరోసాతో ‘కింగ్డమ్’థియేటర్లలో అడుగు పెట్టారు. కానీ వారిని ఊరించి ఊరించి ఒకింత నిరాశకే గురి చేస్తాడు గౌతమ్. ఓవైపు తన వ రా ర్కె చ రా వి న ర్నా నే.. ఇంకోవైపు పాపులర్ ‘ట్రెండు’ప్రభావంలో పడిపోయాడా అనిపిస్తుంది ‘కింగ్డమ్’చూస్తున్నంతసేపు. ఈ ఊగిసలాటలో ఈ చిత్రం ప్రేక్షకులకు మిశ్రమానుభూతినే మిగులుస్తుంది. ఏదో గొప్పగా చూడబోతున్నామనే ఆశలు రేకెత్తించి.. చివరికి ఇంతేనా అనుకునేలా ఒకింత నిరాశకు గురి చేస్తోంది. ‘కింగ్డమ్’బాలేదని అనలేం.. అదే సమయంలో బాగుందని ధీమాగానూ చెప్పలేని పరిస్థితి.నాగరిక సమాజానికి దూరంగా ఓ ప్రపంచం.. అందులో బానిస బతుకులు బతికే జనం.. దినదిన గండంగా గడుపుతున్న తమను కాపాడ్డానికి ఒకడొస్తాడని ఆ జనం ఎంతో కాలంగా ఎదురు చూస్తుంటే.. అక్కడికి అనామకుడిలా వచ్చి వారి రక్షకుడిగా మారే కథానాయకుడు.. ఇది ఎన్నో ఏళ్ల నుంచి నడుస్తున్న మాస్ హీరో కథల ఫార్ములా. నేపథ్యం విషయంలో బాగానే కసరత్తు చేసినప్పటికీ.. టేకింగ్ పరంగా తన ముద్రను చూపించినప్పటికీ.. కథను నడిపించడంలో గౌతమ్ తిన్ననూరి సైతం చివరికి ఈ సగటు ఫార్ములాలోనే పడిపోయాడు. ‘యుగానికి ఒక్కడు’.. ‘ఛత్రపతి’.. ‘కేజీఎఫ్’లాంటి సినిమాలను మిక్సీలో కలిపి కొట్టినట్లుగా అనిపిస్తుంది ఈ సినిమా చూస్తుంటే. ఐతే ఈ కథలను ఎన్నిసార్లు తీసినా జనం చూస్తారు.. ఈలలు వేస్తారు.. ఉద్వేగంతో ఊగిపోతారు.. అది ఎప్పుడంటే బలమైన ఎమోషన్ కుదిరినపుడు. గౌతమ్ ఇలా ప్రేక్షకులను ఊపేయడానికి అన్నదమ్ముల ఎమోషన్ ను మార్గంగా ఎంచుకున్నాడు. ప్రాణంగా ప్రేమించే అన్న అనుకోకుండా తనను వదిలి వెళ్లిపోతే.. తన కోసం ఎన్నో ఏళ్ల తర్వాత వెతుక్కుంటూ వెళ్లే తమ్ముడి ఎమోషన్ మీద ఒక దశ వరకు దర్శకుడు ఆసక్తికరంగానే కథను నడిపించాడు.ఐతే ఈ అన్నదమ్ములిద్దరూ తిరిగి కలిసే వరకు బలంగా అనిపించే ఎమోషన్.. ఆ తర్వాత మాత్రం పలుచబడిపోయింది. అక్కడ్నుంచి సినిమాను ముందుకు నడిపించడానికి ఈ ఎమోషన్ పెద్దగా ఉపయోగపడలేదు. హీరోను యోధుడిని చేయడానికి బలవంతంగా చేసిన ప్రయత్నం కృత్రిమంగా అనిపించడం వల్ల.. పతాక ఘట్టాలను ఎంత భారీగా.. అదిరిపోయే ఎలివేషన్ తో తీసినప్పటికీ రావాల్సిన హై రాలేదు. ఐతే ఓవరాల్ గా అసంతృప్తిని మిగిల్చినా.. ‘కింగ్డమ్’ఎక్కడా బోరింగ్ గా మాత్రం అనిపించదు. సినిమాలో హైలైట్ అని చెప్పుకోదగ్గ ఎపిసోడ్లు ఉన్నాయి. ముఖ్యంగా ప్రథమార్ధం సినిమాకు పెద్ద ప్లస్. ఈ కథను.. హీరో పాత్రను మొదలుపెట్టిన తీరు ఎంతో ఆసక్తి రేకెత్తిస్తుంది. కనిపించకుండా పోయిన తన అన్న కోసం హీరో స్పైగా మారే వైనం.. శ్రీలంకకు వెళ్లి తన అన్నను కలవడానికి చేసే ప్రయత్నం.. ఈ ఎపిసోడ్లన్నీ పకడ్బందీగా తెరకెక్కించాడు దర్శకుడు గౌతమ్. జాఫ్నాలో స్మగ్లింగ్ గ్యాంగ్స్.. అక్కడుండే తెలుగు తెగ.. ఆర్మీకి వీరికి మధ్య ఘర్షణ.. ఈ సెటప్ అంతా భారీగా.. క్యూరియాసిటీ పెంచేలా ఉంటుంది. హీరో అక్కడికి వెళ్లి తన అన్నతో కలిసి తన గ్యాంగులో ఒకడిగా మారడం.. తర్వాత నాయకుడిగా ఎదగడం.. ఈ క్రమంలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్లు ఇవన్నీ మంచి టెంపోతో సాగుతాయి. విరామ సమయానికి ‘కింగ్డమ్’మంచి హై ఇస్తుంది.కానీ ద్వితీయార్ధం గురించి ఎంతో ఊహించుకుంటే.. అది మాత్రం నిరాశకు గురి చేస్తుంది. హీరో ఒక లక్ష్యంతో ఒక చోటికి వెళ్లినపుడు ఆ లక్ష్యమైనా నెరవేరాలి. లేదా అంతకుమించిన ఒక పెద్ద ప్రయోజనమైనా చేకూరాలి. ఐతే ‘కింగ్డమ్’లో ఈ రెండూ జరక్కపోవడమే విడ్డూరంగా అనిపిస్తుంది. హీరో శ్రీలంకకు వెళ్లిన పని పూర్తి కాదు. పోనీ అంతకుమించిన పెద్ద కార్యం ఏదైనా పూర్తి చేస్తాడా అంటే అదీ లేదు. అక్కడి పరిస్థితులను ఇంకా కాంప్లికేట్ చేస్తాడు. జరగాల్సిన నష్టమంతా జరిగిపోయాక తమ కోసం ఒక రక్షకుడు వచ్చాడంటూ అతణ్ని అక్కడి జనం అతణ్ని కీర్తిస్తారు. దీంతో హీరో ఏ పర్పస్ తో అక్కడికి వెళ్లాడు.. ఏం సాధించాడు అని చూస్తే చివరికి పెద్దగా ఏమీ కనిపించదు. ప్రిక్లైమాక్సులో ఊచకోత ఎపిసోడ్లో మిశ్రమానుభూతిని కలిగిస్తుంది. తమ వ్యాపారానికి మూలమైన వాళ్లనే విలన్ నామరూపాల్లేకుండా చేయాలనుకోవడంలో లాజిక్ ఏంటో అర్థం కాదు. క్లైమాక్సులో వచ్చే యాక్షన్ ఎపిసోడ్ బాగున్నా.. అది అనేక ప్రశ్నలను రేకెత్తిస్తుంది. ఈ ప్రశ్నలకు సమాధానం సెకండ్ పార్టులో చూసుకోమన్నట్లుగా లీడ్ ఇచ్చి సినిమాను ఒక అసంతృప్తితోనే ముగించారు. ఓవరాల్ గా చెప్పాలంటే ‘కింగ్డమ్’లో గొప్పగా ఏదో చేయడానికి ఒక ప్రయత్నం జరిగినా.. అది సంతృప్తికరంగా మాత్రం ముగియలేదు. ఒకసారి చూడ్డానికి ఢోకా లేని ఈ సినిమాపై ఎక్కువ అంచనాలను పెట్టుకోకపోవడం మంచిది.

## నటీనటులు:

పెర్ఫామెన్స్ పరంగా విజయ్ దేవరకొండకు ‘కింగ్డమ్’కెరీర్లో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ చిత్రాల్లో ఒకటవుతుంది. సూరి పాత్ర కోసం అతను ప్రాణం పెట్టేశాడు. ఆరంభం నుంచి చివరి వరకు ఒక ఇంటెన్సిటీతో సాగే పాత్రలో విజయ్ ఎంతో చక్కగా ఒదిగిపోయాడు. లుక్ పరంగానే కాక బాడీ లాంగ్వేజ్ లోనూ విజయ్ వైవిధ్యం చూపించాడు. అన్న కోసం తపించే తమ్ముడి పాత్రలో అతను భావోద్వేగాలను చక్కగా పలికించాడు. విజయ్ అన్నగా సత్యదేవ్ కూడా చాలా బాగా నటించాడు. అతనెంత మంచి పెర్ఫామర్ అన్నది మరోసారి ఈ సినిమాలో రుజువైంది. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే పాత్ర పరిధి మరీ తగ్గించేశారు. తన మీద సన్నివేశాలను, పాటను ఎడిటింగ్ లో తీసేసినట్లున్నారు. అందుకే ఆ క్యారెక్టర్ ఇంపాక్ట్ పెద్దగా కనిపించదు. కనిపించిన తక్కువ సన్నివేశాల్లో భాగ్యశ్రీ బాగానే అనిపించినా.. తనకి ఈ కథలో పెద్దగా ప్రాధాన్యం కనిపించదు. విలన్ పాత్రలో వెంకిటేష్ ఆకట్టుకున్నాడు. కేవలం కళ్లతో విలనీని పండించాడు. కానీ తన పాత్ర నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తాం. మరో మలయాళ నటుడు బాబు రాజ్.. అయ్యప్ప పి.శర్మ.. రాజ్ కుమార్ కసిరెడ్డి.. వీళ్లంతా సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు. హీరోని స్పైగా మార్చే పాత్రలో చేసిన బాలీవుడ్ నటుడు కూడా ఓకే.

## సాంకేతిక వర్గం:

‘కింగ్డమ్’కు సాంకేతికంగా అతి పెద్ద ఆకర్షణ అనిరుధే. తన నేపథ్య సంగీతం సినిమాను డ్రైవ్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. ప్రతి సన్నివేశాన్నీ దాని స్థాయికి మించి పైకి లేపడానికి అనిరుధ్ ప్రయత్నించాడు. తన పాటలు కూడా సినిమాలో బాగానే కుదిరాయి. కానీ ‘కింగ్డమ్’లో చార్ట్ బస్టర్ అనిపించే సాంగ్ అయితే ఏదీ లేకపోవడం మైనస్సే. జోమోన్ జాన్- గిరీష్ గంగాధరన్ కలిసి అందించిన ఛాయాగ్రహణం సినిమాలో మరో ఆకర్షణ. విజువల్స్ టాప్ నాచ్ అనిపిస్తాయి. ప్రతి సన్నివేశాన్నీ అందంగా తీర్చిదిద్దారు. సినిమాను చాలా రిచ్ గా తీశారు. పెద్ద హీరోల సినిమాల స్థాయిలో సితార సంస్థ ఖర్చు పెట్టింది. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ప్రయత్నాన్ని తక్కువ చేయలేం కానీ.. తన మీద పెట్టుకున్న అంచనాలను మాత్రం అందుకోలేకపోయాడు. కథ విషయంలో అతను చేసిన కసరత్తు తెరపై కనిపిస్తుంది. టేకింగ్ పరంగా అతను తన ముద్రను చూపించాడు. ఒక దశ వరకు కథాకథనాలను బాగానే నడిపించాడు. కానీ తర్వాత మాత్రం ‘కేజీఎఫ్’తరహా సినిమాల ప్రభావానికి లోనై గాడి తప్పాడనిపిస్తుంది. డ్రామాను అనుకున్నంతగా రక్తికట్టించలేకపోయాడు.

**చివరగా: కింగ్డమ్.. ఓ మోస్తరు కిక్కు**

**రేటింగ్: 2.5/5**

## రిషభ్ శెట్టి.. కన్నడ కంటే తెలుగులోనే ఎక్కువ!



కాంతారా సినిమాతో కన్నడ హీరో రిషభ్ శెట్టి భారీ విజయం అందుకున్నాడు. ఈ సినిమాతో పాన్ఇండియా స్టార్ గా మారడమే కాకుండా, నేషనల్ అవార్డ్ కూడా సాధించాడు. ప్రస్తుతం కాంతారకు ముందు కథ ప్రీక్వెల్ తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా అక్టోబర్ లో థియేటర్లలోకి రానుంది. కాంతారాతో పాన్ఇండియా స్టార్ గా మారిన రిషభ్ ఇప్పుడు తెలుగు, హిందీ ఇండస్ట్రీలపై దృష్టి పెట్టాడు.ఈ రెండు ఇండస్ట్రీల్లో నేరుగా ఒరిజినల్ లాంగ్వేజెస్ సినిమాలతో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. తెలుగులో డైరెక్ట్ గా జై హనుమాన్ చేస్తున్నాడు. యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఇక హిందీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి దేశభక్తి, భక్తి ఇతివృత్తాల నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాల్లో నటిస్తున్నాడు.అయితే కాంతారా ప్రీక్వెల్ తర్వాత ప్రస్తుతం రిషబ్ చేతిలో కన్నడ ప్రాజెక్ట్ లు ఏమీ లేవు. కొత్తగా ఏ కన్నడ సినిమాకు సంతకం చేయలేదు. కానీ ఇదే సమయంలో బాలీవుడ్, టాలీవుడ్ లో చిత్రాలకు పచ్చజెండా ఊపుతున్నాడు. దీన్ని బట్టి చూస్తే, రిషభ్ కన్నడ కంటే ఎక్కువగా తెలుగు, బాలీవుడ్ ఇండస్ట్రీలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.ఇక క్రేజ్ పెరిగితే, రెమ్యూనరేషనూ పెరుగుతుంది కదా! దీనికి రిషభ్ ఏమాత్రం మినహాయింపు కాదు. అతను కూడా పారితోషికం భారీగా పెంచాడటే. ఎంత భారీగా అంటే.. అతను కన్నడ సినిమాల కంటే తెలుగు సినిమాలకే అత్యధికంగా తీసుకునే అంత అన్నమాట. అయితే తెలుగులోనూ అతడిని డీసెంట్ మార్కెట్, ప్రేక్షకుల ఆదరణ ఉందని నమ్ముతున్న మేకర్స్ కూడా భారీగా ఇచ్చేందుకు వెనకాడడం లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.మరోవైపు, తెలుగు నిర్మాతలు కూడా పాన్ఇండియా రేంజ్ లో సినిమాలు నిర్మించేందుకే మొగ్గు చూపుతున్నారు. ఈ లెక్కన రిషభ్ కు కాంతారాతో దేశవ్యాప్తంగా ఫుల్ క్రేజ్ వచ్చింది. దీంతో వారు అతన్ని ప్రాజెక్ట్ కు ఒప్పించడానికి అత్యధిక పారితోషికం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని పరిశ్రమలో వినిపిస్తున్న మాట.కాగా, కాంతారా ప్రీక్వెల్ సినిమా అక్టోబర్ 2 వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సినిమాకు రిషభ్ స్వయంగా దర్శకత్వం వహించాడు. ఇప్పటికే తొలి పార్ట్ హిట్ కావడంతో ఈ ప్రీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి.


## కియరా బికినీ సోయగాలు మైండ్ బ్లాక్





అందాల ఆరబోతలో నేటితరం కథానాయికలు కొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు. బాలీవుడ్‌లో చాలామంది యువకథానాయికలు బికినీ షోలతో దుమ్ము రేపుతున్నారు. నటవారసురాళ్లుగా బరిలోకి దిగిన భామలు బికినీ బీచ్ సెలబ్రేషన్స్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే ఈతరంలో ఎవరికీ తీసిపోని అందం కియరా అద్వాణీ సొంతం. సాంప్రదాయ చీరకట్టు అయినా, డిజైనర్ లెహంగాల్లో అయినా, లేదా బికినీలు మోనోకినిల్లో అయినా కియరా దివ్యమైన రూపం కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది.బాలీవుడ్‌లో ప్రముఖ నటగురువు వద్ద శిక్షణ తీసుకుని మరీ బరిలోకి దిగిన కియరా తొలిగా టాలీవుడ్ లో కథానాయికగా నిరూపించుకుని, అటుపై బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఇరు పరిశ్రమల్లోను కియరా క్రేజ్ ఉన్న కథానాయికగా ఎదిగింది. ఇంతలోనే స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను పెళ్లాడి ఫ్యామిలీ లైఫ్ ని కూడా బ్యాలెన్స్ చేస్తోంది. ఇటీవలే కియరా ఒక బిడ్డకు జన్మనిచ్చి మామ్ అయిన సంగతి తెలిసిందే.ఇదే సమయంలో కియరా నటించిన క్రేజీ చిత్రం వార్ 2 విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో హృతిక్ సరసన కియరా నటించింది. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓ కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. శంకర్ - చరణ్ కాంబినేషన్ లో వచ్చిన ‘గేమ్ ఛేంజర్’ తర్వాత కియరాకు ఇది మరో భారీ పాన్ ఇండియన్ చిత్రం. ఇందులో ఈ బ్యూటీ గ్లామరస్ రోల్ లో మెరుపులు మెరిపించనుంది. అంతేకాదు ఈ సినిమాలో ఆవన్ జావన్.. అంటూ సాగే పాటలో కియరా బికినీ సోయగాలు మతులు చెడగొట్టడం ఖాయమని గుసగుస వినిపిస్తోంది. ట్రైలర్ గ్లింప్స్ లో కియరా నియాన్ గ్రీన్ బికినీలో కొన్ని సెకన్ల పాటు గడగడ లాడించింది. తాజాగా ఈ పాట టీజర్ విడుదలైంది.‘వార్ 2’ మొదటి సింగిల్ త్వరలో విడుదల కానుంది. తాజాగా రిలీజైన టీజర్‌లో హృతిక్ రోషన్ కియారా అద్వానీల నడుమ రొమాన్స్ కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆవన్ జావన్ పాటను అర్జిత్ సింగ్ -నిఖితా గాంధీ పాడారు. ప్రీతమ్ సంగీతం అందించగా, అమితాబ్ భట్టాచార్య సాహిత్యం అందించారు. కొద్దిరోజుల క్రితం విడుదలైన ట్రైలర్‌లో హృతిక్, ఎన్టీఆర్ మధ్య భీకరమైన వార్ ని చూపిస్తూనే, ఒక ఛమక్కులాంటి యాక్షన్ సీక్వెన్స్ లో కియరా స్టంట్స్ ని కూడా చూపించారు. అందుకు విరుద్ధంగా ట్రైలర్ లోని ఒక సాంగ్ బిట్‌లో బికినీలో ఛమక్కున మెరిపించింది ఈ బ్యూటీ. వార్ 2 ఆగస్టు 14న థియేటర్లలో విడుదల కానుంది. హృతిక్ వర్సెస్ తారక్ వార్ ఎలా ఉండబోతోందో వీక్షించేందుకు ఫ్యాన్స్ ఎగ్జయిటింగ్‌గా వేచి చూస్తున్నారు.

## సూర్యకి సూపర్ స్టార్ ఫ్యాన్స్ రిక్వెస్ట్, వార్నింగ్..!



కోలీవుడ్ సూపర్ స్టార్ విజయ్ పూర్తి స్థాయి రాజకీయాల్లో అడుగు పెట్టారు. ఇప్పటికే ఆయన రాజకీయ నాయకుడిగా మారి పోయాడు. సమయం ఉన్నప్పుడు ‘జన నాయగన్’ సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఈ ఏడాదిలోనే విడుదల చేయాలని భావించినప్పటికీ వచ్చే ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. కనుక ఎన్నికల్లో మైలేజ్ కోసం విజయ్ నటిస్తున్న ఈ చివరి సినిమాను వచ్చే ఏడాది పొంగల్ రేసులో దించడం జరిగింది. జన నాయగన్ సినిమాను వచ్చే ఏడాది జనవరిలో విడుదల చేస్తామని ప్రకటించి చాలా నెలలు అవుతుంది. కనుక పెద్ద హీరోల సినిమాలు పొంగల్ రేసులో ఉండే అవకాశం లేదని చాలా మంది భావించారు. కానీ అనూహ్యంగా రెండు సినిమాలు పొంగల్ రేసులోకి విజయ్‌తో ఢీ కొట్టేందుకు దూక బోతున్నాయి.శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న ‘పరాశక్తి’ సినిమాను 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. శివ కార్తికేయన్ ఒక మోస్తరు హీరో కనుక పెద్దగా ఇబ్బంది ఏం ఉండదు అనుకున్నారు. కానీ ఇప్పుడు తమిళ స్టార్ హీరో సూర్య నటించిన ‘కరుప్పు’ సినిమాను సైతం 2026 సంక్రాంతి రేసులో విడుదల చేయాలని నిర్ణయించారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందట కరుప్పు సినిమాను ఈ ఏడాది చివర్లో విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను వచ్చే ఏడాదికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటన వచ్చింది. అంతే కాకుండా సినిమాను పొంగల్ కి విడుదల చేయాలని కూడా భావిస్తున్నారు.విజయ్ సినిమా జన నాయగన్ పొంగల్ రేసులో ఒంటరిగా ఉంటే ఖచ్చితంగా రికార్డ్ స్థాయి ఓపెనింగ్స్ ఉంటాయి. కానీ సినిమాకు పోటీ ఉంటే ఖచ్చితంగా థియేటర్ల సంఖ్య తగ్గుతుంది, పోటీ ఉంటే ఓపెనింగ్ కూడా తగ్గుతాయి. విజయ్ చివరి సినిమా కనుక సోలో రిలీజ్‌కి అంతా సహకరించాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. జన నాయగన్ సినిమాకు పోటీగా కరుప్పు సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో సూపర్ స్టార్ ఫ్యాన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరాశక్తి కారణంగానే విజయ్ సినిమాకు నష్టం ఉంటుంది అనుకుంటూ ఉంటే ఇప్పుడు కరుప్పు సినిమాతో సూర్య మరింత డ్యామేజ్ చేయబోతున్నాడు అంటూ కొందరు విశ్లేషిస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ విషయమై ప్రముఖంగా చర్చ జరుగుతోంది.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.